# జనం

రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 184 , ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -30 - అక్టోబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## హీరో విజయ్ పొలిటికల్ ఎంట్రీపై పవన్ కల్యాణ్ రియాక్షన్



అమరావతి : కోలీవుడ్ హీరో విజయ్ రాజకీయాల్లో అడుగుపెట్టారు. తమిళిగ వెట్రి కళగం రాజకీయ పార్టీని స్థాపించారు. తమిళనాడోలు ఆదివారం ఈ పార్టీ తొలి భారీ బహిరంగ సభ జరిగింది. హీరో విజయ్ పొలిటికల్ ఎంట్రీపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా స్పందించారు. హీరో విజయ్ కు అభినందనలు తెలిపారు. ఎంతోమంది సాధువులు, సిద్ధులకు నెలవైన తమిళనాడులో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన హీరో విజయ్‌కు తన హృదయపూర్వక అభినందనలు అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.తమిళ అగ్ర నటుడు ఇటీవల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. విజయ్ పొలిటికల్ పార్టీ తొలి సభ ఆదివారం నిర్వహించారు. ఈ సభలో విజయ్ సుదీర్ఘ ప్రసంగం చేశారు. ద్రవిడ, తమిళ జాతీయవాద సిద్ధాంతాలను అనుసరిస్తానన్నారు. లౌకిక, సామాజిక న్యాయ సిద్ధాంతాలే తమ పార్టీ భావజాలం అన్నారు. మిగతా..2లో

### తమిళ రాజకీయాల్లో సంచలనంగా

# 'విజయ్' పార్టీ..

- అన్నా డీఎంకే స్థానాన్ని భర్తీ చేసేలా రాజకీయ వ్యూహం
- డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు ప్రయత్నం
- ప్రత్యామ్నాయ సిద్ధాంతంతో రాష్ట్ర ప్రజల ముందుకు..
- మరో ఎంజీఆర్ అవుతారా?
- ప్రత్యామ్నాయ సిద్ధాంతానికి ఆదరణ ఉంటుందా?



చెన్నై : తమిళ స్టార్ హీరో విజయ్ ఆదివారం నిర్వహించిన తన పార్టీ మొదటి బహిరంగ సభ తమిళ రాజకీయాల్లో కొత్త చర్చలకు తెరతీసింది. 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా తన తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీని విజయ్ సిద్ధం చేస్తున్నారు. తమిళ రాజకీయాల్లో గత అర్ధ శతాబ్దంగా డీఎంకే, అన్నా డీఎంకే మధ్యనే పోటీ కొనసాగుతూ వచ్చింది. అయితే, జయలలిత మరణంతో అన్నా డీఎంకే పూర్తిగా బలహీన పడింది. బీజేపీతో పాటు పలు చిన్న పార్టీలు డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు ప్రయత్నించినా లోక్‌సభ ఎన్నికల్లో వాటి ప్రభావం పెద్దగా కనిపించలేదు. దీంతో ప్రస్తుతం అధికార డీఎంకేను ఎదుర్కొనే ప్రత్యామ్నాయం లేని రాజకీయ శూన్యత తమిళ రాజకీయాల్లో ఉంది. సరిగ్గా ఈ విషయాన్ని గుర్తించిన విజయ్.. డీఎంకేకు ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు,



### యుద్ధాన్ని ఆపే సత్తా

# మోదీకి ఉంది

విశ్వాసం వ్యక్తం చేసిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

బ్రిక్స్ శిఖరాగ్రం విఫలమైందని వ్యాఖ్యలు

తటస్థత అంటే రష్యా వైపు ఉన్నట్టే

టైమ్స్ ఆఫ్ ఇండియాకు జెలెన్‌స్కీ ఇటీవల ప్రత్యేకంగా ఇంటర్వ్యూ

ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించిన పలు విషయాలను ఆయన ప్రస్తాం

### చైనా తడాఖా :అరచేతిని చూపిస్తే చాలు

# పేమెంట్ పూర్తవుతుంది..



న్యూఢిల్లీ : చైనా దూసుకుపోతోంది. ఆర్థికపరంగా, సైనికపరంగా, పారిశ్రామికపరంగా, వ్యవసాయపరంగా, టెక్నాలజీపరంగా అమెరికాకు డ్రాగన్ టఫ్ ఫైట్ ఇస్తోంది. ప్రత్యేకించి చైనీస్ టెక్నాలజీ యావత్ ప్రపంచంలో ఫేమస్ అయింది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని మిగతా..2లో

### ఆవు దూడకూ జన్మనివ్వలేదు కానీ

# రోజుకు 4 లీటర్ల పాలు


ఉత్తరప్రదేశ్ : హిందూ మతంలో ఆవును గోమాత అంటారు. ఆవు గర్భంతో ఉన్నప్పుడు పాలు ఇవ్వదు. పాలు ఇవ్వాలంటే కచ్చితంగా దూడకు జన్మానివ్వాలని అందరికీ తెలుసు. కానీ ఓ ఆవు మాత్రం ఇప్పటి వరకూ ఒక్క దూడకు కూడా జన్మనివ్వలేదు. కానీ రోజుకు నాలుగు లీటర్ల పాలు ఇస్తోంది.ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్‌లో ఓ అద్భుతమైన ఆవు ఉంది. మిగతా..2లో



### పెళ్లిళ్ల సీజన్ : నవంబరు, డిసెంబరులో

# 21 శుభ ముహూర్తాలు

విజయవాడ :దీపావళి వెనుక వెంటనే తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి సందడి ప్రారంభం అవుతుంది. మూడాల కారణంగా గత మూడు నెలలుగా శుభకార్యాలు జరగడం లేదు. త్వరలోనే శుభ కార్యాలు, పెళ్లిళ్ల సీజన్ రాబోతోంది. దీపావళి పండుగ ముగిసిన వెంటనే ఇందుకు లైన్ క్లియర్ అవుతుంది. నవంబరు, డిసెంబరు నెలల్లో మిగతా..2లో





## ఈవీల తయారీకి అనంతపురం అనువైన ప్రదేశం..

### టెస్లా సీఎఫ్ఓతో లోకేష్ భేటీ

అనంతపురం : అమెరికా పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేష్ ఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు. అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో అగ్రస్థానంలో ఉన్న టెస్లా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు.ఈ సందర్భంగా సిఎఫ్ఓ వైభవ్ తనేజా మాట్లాడుతూ... ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజిలో తమ సంస్థ గ్లోబల్ లీడర్ గా ఉందని తెలిపారు. ఇంటి నుండి గ్రిడ్ వరకు బ్యాటరీ పవర్ స్టోరేజి పరికరాలు, సోలార్ ప్యానల్స్, సోలార్ షింగిల్స్, డ్రైవింగ్ ఇన్నొవేషన్, మోడల్ -3, పవర్ వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధనరంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు.గత ఏడాది 18.8శాతం వృద్ధి సాధించి 832 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ తో 97బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించినట్లు తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... విజనరీ లీడర్ చంద్రబాబు గారి నేతృత్వాన 2029 నాటికి

# బాత్రూంలు కడిగాను, వంట చేశా..

## మదర్ థెరీసాను గుర్తు చేసుకున్న ప్రియాంక గాంధీ

రాజీవ్ గాంధీ హత్య తర్వాత.. ఇంటికి మదర్ థెరీసా

వయనాడ్‌లో రాహుల్, ప్రియాంక భావోద్వేగం




కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా.. వయనాడ్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను గతంలో బాత్రూంలు కడిగానని.. వంట చేసినట్లు తెలిపారు. తన తండ్రి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య తర్వాత.. మదర్ థెరీసా తమ ఇంటికి వచ్చి ఓదార్చినట్లు వెల్లడించారు. వయనాడ్ ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రియాంక గాంధీ వాద్రా.. మదర్ థెరీసా సంస్థతో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.

కేరళ(న్యూఢిల్లీ : అప్పుడు తన వయసు 19 ఏళ్లు అని.. ఆ సమయంలో తాను జ్వరంతో బాధపడుతున్నట్లు ప్రియాంక గాంధీ వాద్రాగుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వయనాడ్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మదర్ థెరీసాతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.తన తల్లి సోనియా గాంధీని పలకరించిన తర్వాత మదర్ థెరీసా తన తలపై చేయి పెట్టి ఆశీర్వాదం ఇచ్చినట్లు పేర్కొన్నారు. దేశంలోని నిరుపేదల కోసం పని చేయాలని తనను ఆహ్వానించినట్లు వెల్లడించారు. ఈ సంఘటన జరిగిన 6 ఏళ్ల తర్వాత మదర్ థెరీసా సంస్థతో కలిసి పని చేయడానికి తాను వెళ్లినట్లు ప్రియాంక గాంధీ గుర్తు చేసుకున్నారు.అక్కడ ఉన్న వారితో కలిసి తాను బాత్రూంలు శుభ్రం చేశానని.. అంతేకాకుండా అక్కడ ఉన్నవారికి వంట చేసినట్లు తెలిపారు. అప్పుడే కష్టాల్లో ఉన్న వారికి ఈ సమాజం ఎలా సహాయం చేసి చేయూతను అందిస్తుందో తెలుసుకున్నానని చెప్పారు. వారు పడే బాధలను తన కళ్లారా చూశానని.. అచ్చం అలాగే కొన్ని నెలల క్రితం మిగతా..2లో




- హైదరాబాద్ కేంద్రంగా ర్యాష్ డ్రైవింగ్ కారణంగా జరుగుతున్న ప్రమాదాలపై, న్యాయస్థానం విచారం వ్యక్తం
- హైదరాబాద్ లో అర్ధరాత్రి వేళ పలువురు యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో, ఆ వీడియోలు సోషల్ మీడియాలో కూడా ఇటీవల వైరల్

హైదరాబాద్ : బడాబాబులు సంపాదిస్తున్నారు. వారి పిల్లలు మాత్రం సరదా పేరుతో ర్యాష్ డ్రైవింగ్ లు చేస్తూ.. ప్రమాదాల బారిన వారు పడడమే గాక, ఎదుటివారిని కూడా అదే స్థితికి తీసుకెళ్తున్నారు. ఇప్పటికైనా అటువంటి ప్రమాదాలపై దృష్టి సారించండి. బడాబాబుల పిల్లల హంగామాను అరికట్టండి. ఈ మాటలన్నది సాక్షాత్తు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి.ఇటీవల హైదరాబాద్ లో మిగతా..2లో

# సంతలో మద్యం అమ్మకాలు..!!




తణుకు,: ఏపీలో ప్రైవేట్ మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ప్రైవేట్ షాపుల్లో విక్రయాలు జోరుగా సాగుతుంటే... పలు గ్రామాల్లో, ప్రాంతాల్లో బెల్టు షాపులు వెలిశాయి. కొందరి మద్దతుతో బెల్టు షాపుల నిర్వాహకులు రెచ్చిపోతున్నారు. బహిరంగంగానే మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఇలాంటి ఘటనే పశ్చిమగోదావరి జిల్లా తణుకులో చోటుచేసుకుంది. కూరగాయలు, నిత్యావసరాలు విక్రయించిన మాదిరి... సంతలో లిక్కర్ అమ్మకాలు చేపట్టారు. ఇంత బహిరంగంగా మద్యం అమ్మకాలు చూసి జనం షాకయ్యారు. ప్రజల వద్దకే మద్యం అంటే ఇదేనేమో అంటూ వీడియోలు తీశారు. సంతలో మద్యం విక్రయాలు అంటూ సోషల్ మీడియాలో వీడియోలు చక్కర్లు కొట్టడంతో ఎక్సైజ్ పోలీసులు ఇక చేసేదేం లేక చర్యలకు ఉపక్రమించారు. ఎవరి అండలేకుండా, పోలీసులకు తెలియకుండానే ఇంత బహిరంగంగా మద్యం విక్రయిస్తున్నారా? అని ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఏపీలో మద్యం ఏకంగా వీధులు, సంతల్లోకి వచ్చేసిందని వైసీపీ విమర్శించింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నేరుగా సంతలో మద్యం అమ్ముతూ ప్రజలను మత్తులో ముంచుతున్నారని వైసీపీ వీడియో పోస్టు చేసింది.తణుకులోని ఓ సంతలో చిన్న బెంచ్‌లపై మద్యం బాటిళ్లను పెట్టుకుని కొందరు దర్జాగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. స్థానికులు వీడియోలు తీసి నెట్టింట పెట్టడంతో ఎక్సైజ్, పోలీసు



## బిగ్ అప్డేట్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై రూ.895 కోట్ల రాయితీ నిధులు విడుదల

అమరావతి:: ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాయితీ నిధులు విడుదల చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లబ్దిదారులకు ఒక సిలిండర్ రాయితీ మొత్తం రూ.895 కోట్లు గ్యాస్ కంపెనీలు, పౌరసరఫరాల జాయింట్ అకౌంట్ కు విడుదల చేసింది. మిగతా..2లో

# ప్రభుత్వం ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటుందా..?

### టీటీడీ సబ్ కమిటి ఎలాంటి నివేదిక ఇవ్వనుంది.. ?




తిరుమల : వారం రోజుల్లోగా తిరుమల అక్రమ నిర్మాణాలపై నివేదికకలియుగ వెంకటేశ్వరుడి సన్నిధి తిరుమలలో విశాఖ శారదపీఠం అక్రమ నిర్మాణాలు.. ఈ ఒక్క అంశం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా హిందు సమాజంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.తాజాగా శారదా పీఠానికి చంద్రబాబు ప్రభుత్వం మరో షాక్ ఇచ్చింది. విశాఖలో శారదా పీఠానికి గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఇప్పుడు తిరుమలలో శారదా పీఠం చేపట్టిన అక్రమ కట్టడాలను వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం టీటీడీ అధికారులకు సూచించింది. ఈ దెబ్బతో వివాదాస్పద స్వామీజీ స్వరూపానందేంద్ర స్వామీజీకి

### చైనా తడాఖా :అరచేతిని చూపిస్తే చాలు

# పేమెంట్ పూర్తవుతుంది..

మొదటి పేజి తరువాయి

చౌకగా డెవలప్ చేసి ప్రపంచానికి అందించడంలో ఏ దేశమైనా చైనా తర్వాతే ఉంటుంది. పాకిస్తాన్‌కు చెందిన ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ రాణా హంజా సైఫ్ ఇటీవలే చైనాలో పర్యటించాడు.అక్కడ వాడకంలో ఉన్న అధునాత పేమెంట్ టెక్నాలజీని చూసి అతడు ఆశ్చర్యపోయాడు. దానిపై రాణా హంజా చేసిన వీడియో వైరల్ అయింది. ఇంతకీ అదేంటో మనమూ చూద్దాం..మన దేశంలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న డిజిటల్ పేమెంట్ టెక్నాలజీ విషయానికొస్తే.. చేతిలో స్మార్ట్‌ఫోన్ లేనిదే మనం పేమెంట్స్ చేయలేం. స్మార్ట్‌ఫోన్ లేకుండా వెళ్లి ఏటీఎంలో డబ్బులు విత్‌డ్రా చేసుకోవాలన్నా.. ఏటీఎం మెషీన్‌లో మన బ్యాంకు అకౌంటు నంబరు, పేరు, ఫోన్ నంబరు వంటి సమాచారాలన్నీ ఎంటర్ చేయాలి. ఫోనుకు వచ్చే ఓటీపీని సబ్మిట్ చేయాలి. ఇవన్నీ అక్కర లేకుండా ఓ అత్యాధునిక టెక్నాలజీని చైనా డెవలప్ చేసింది. అదే.. 'పామ్ పేమెంట్ టెక్నాలజీ'. కేవలం మన అరచేతిని స్కానర్ స్క్రీన్‌పై పెడితే చాలు.. పేమెంట్ ప్రాసెస్ పూర్తవుతుంది. మన బ్యాంకు అకౌంటు నుంచి డబ్బులు కట్ అయిపోతాయి. ప్రస్తుతం ఈ టెక్నాలజీ చైనాలోని ప్రధాన నగరాల్లో అందుబాటులోకి వచ్చింది.చైనాలోని ఝుఝౌ నగరంలో ఉన్న కిరాణా దుకాణంలోకి వెళ్లి అక్కడ వినియోగిస్తున్న 'పామ్ పేమెంట్ స్కానర్'ను ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ క్రియేటర్ రాణా హంజా సైఫ్ చూపించాడు. అతడి ఒక స్నేహితుడు తన అరచేతిని ఆ స్కానర్‌పై పెట్టి పేమెంటును పూర్తి చేసి చూపించాడు. జేబులో పైసలు లేకున్నా.. ఫోన్ లేకున్నా.. బెంగ లేకుండా పేమెంటు పూర్తవడాన్ని చూసి నెటిజన్లు ఆశ్చర్యపోయారు. ఇంతకుముందు ఆర్పీజీ గ్రూప్ ఛైర్మన్ హర్ష్ గోయెంకా కూడా తన 'ఎక్స్' హ్యాండిల్‌లో పామ్ పేమెంట్ టెక్నాలజీతో ముడిపడిన ఒక వీడియోను పోస్ట్ చేశారు. బీజింగ్ నగరంలోని మెట్రోలో ఒక మహిళ తన అరచేతితో పేమెంట్ చేస్తుండటం ఆ వీడియోలో కనిపించింది.

### ఆవు దూడకూ జన్మనివ్వలేదు కానీ

# రోజుకు 4 లీటర్ల పాలు

మొదటి పేజి తరువాయి

ఈ ఆవు ఇప్పటివరకు గర్భం దాల్చలేదు. ఒక్క దూడకు కూడా జన్మనివ్వలేదు. అయితే రోజూ 4 లీటర్ల పాలు ఇస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. మొదట్లో కేవలం 250 మి.లీ పాలను మాత్రమే ఇచ్చేంది. కానీ రోజువారీ పాలు పితకడం మ్నెదలుపెట్టిన తర్వాత రోజుకు 4 లీటర్ల పాలను ఇస్తుంది. ఇది చూసి అందరూ షాక్ అవుతున్నారు.ఈ ఆవు పశువైద్యులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో దూడకు జన్మనివ్వకపోయినా ప్రతిరోజూ పాలు ఇస్తున్న ఆవు గురించి వైరల్‌గా మారింది. ఈ ఆవును కామధేనువుగా చెబుతున్నారు. చాలా మంది వచ్చి చూసి వెళ్తున్నారు. పాయగ్‌పూర్ తహసీల్‌లోని గంగా తివారిపూర్ గ్రామంలో ఉన్న ఈ ఆవు రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఓంకార్‌నాథ్ త్రిపాఠికి చెందినది.తన దగ్గర అనేక ఆవుల ఉన్నాయి. ఆవులను పెంచడం అంటే ఇష్టంతొ కొన్నింటిని తెచ్చుకున్నాడు. ఈ ఆవు 6 నెలల క్రితం పాలను ఉత్పత్తి చేయడం ప్రారంభించింది. మొదట్లో 250 మి.లీ ఇచ్చేది. కానీ సాధారణంగా రోజూ పాలు పితకడం అలవాటు చేసిన తర్వాత రోజుకు 4 లీటర్లకు పెరిగింది.డా. త్రిపాఠి ఈ ఆవును బాగా చూసుకుంటాడు. ఇతర ఆవుల మాదిరిగానే దానికి మేత, నీరు ఇస్తాడు. తన దగ్గర ఉన్న ఇతర దూడను పోషించడానికి ఈ ఆవు పాలను ఉపయోగిస్తాడు. దాని తల్లి ప్రసవించిన కొద్దిసేపటికే చనిపోయింది. దీంతో ఈ ఆవు పాలనే తాగుతూ పెరుగుతోంది. పాలు బాగానే ఉన్నాయని చెబుతున్నారు. అయితే దాని కొవ్వు పదార్థం ఇతర ఆవుల సగటు పాల కంటే ఎక్కువగా ఉంది. దీంతో స్థానిక పశువైద్యుల్లో ఆసక్తి నెలకొంది.గర్భం దాల్చని ఆవుల్లో పాలు ఉత్పత్తి కావడానికి హార్మోన్ల అసమతుల్యత కారణమని జంతు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ఆవును చూసేందుకు చాలా మంది స్థానికులు వస్తుంటారు. ఇది ప్రస్తుతానికి అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

### పెళ్లిళ్ల సీజన్ : నవంబరు, డిసెంబరులో

# 21 శుభ ముహూర్తాలు

మొదటి పేజి తరువాయి

నవంబరు, డిసెంబరు నెలల్లో శుభ ముహూర్తాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఇప్పటి నుంచే చాలామంది శుభకార్యాల కోసం ముహూర్తాలను ఫిక్స్ చేసుకొని, ఫంక్షన్ హాళ్లను బుక్ చేసుకుంటున్నారు. అంటే ఈ సంవత్సరం చివరి రెండు నెలల పాటు వాయిద్యాలు, మండపాలు, క్యాటరింగ్ నిర్వాహకులకు చేతినిండా పని దొరకబోతోందన్న మాట.నవంబరు, డిసెంబరులలో 21 శుభ ముహూర్తాలు ఉన్నాయని పండితులు అంటున్నారు. ఆయా రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో వేలాది పెళ్లిళ్లు, ఇతరత్రా శుభ కార్యాలు జరగనున్నాయి. నవంబరు నెలలో 3, 7, 8, 9, 10, 13, 14, 15, 16, 17 తేదీల్లో శుభ కార్యాల కోసం మంచి ముహూర్తాలు ఉన్నాయి. డిసెంబరు నెలలో 5, 6, 7, 8, 9, 10, 13, 14, 15, 18, 26 తేదీల్లో శుభ కార్యాల కోసం మంచి ముహూర్తాలు ఉన్నాయి.శుభ ముహూర్తాలు సమీపించిన ప్రస్తుత తరుణంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఫంక్షన్ హాళ్ల బుకింగ్‌కు జనం క్యూ కడుతున్నారు. కాస్త పెద్ద సైజు ఫంక్షన్ హాళ్ల అద్దెలు సగటున రూ.45వేల నుంచి రూ.3 లక్షల దాకా ఉన్నాయి. నగరాన్ని, పట్టణాన్ని బట్టి.. అందులోని వసతులను బట్టి ఈ రేట్లలో తేడాలు ఉంటాయి. వస్త్ర దుకాణాలు, బంగారు దుకాణాలు కూడా జనంతో కిటకిటలాడుతున్నాయి. ఓ వైపు దీపావళి.. మరోవైపు పెళ్లిళ్ల సీజన్ ఏకకాలంలో రావడంతో ఈ రెండు వ్యాపారాలు చేసే వారికి భలే గిరాకీ వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నంలలోని వస్త్ర దుకాణాలు, బంగారం దుకాణాలకు కస్టమర్ల తాకిడి పెరిగింది. అకస్మాత్తుగా పెరిగిన ఈ డిమాండు ప్రభావంతో బంగారం రేట్లు కొంతమేర పెరిగే ఛాన్స్ ఉందనే అంచనాలు వెలువడుతున్నాయి.

### హీరో విజయ్ పొలిటికల్ ఎంట్రీపై

# పవన్ కల్యాణ్ రియాక్షన్

మొదటి పేజి తరువాయి

రాజకీయాల్లో గెలుపోటముల స్టోరీలు చదివాక... పీక్ స్టేజ్ లో తన సినీ కెరీర్‌ని వదిలేసి ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు.టీవీకే అగ్రనేత విజయ్ తమ తొలి రాజకీయ ప్రసంగంలో అధికార డీఎంకేపై విరుచుకుపడ్డారు. ఒక కుటుంబం రాష్ట్రాన్ని లూటీ చేస్తోందని విమర్శించారు. డీఎంకే అండర్ గ్రౌండ్ డీలింగ్ చేస్తుంది, మైనారిటీలను మోసం చేయడానికి ఫాసిజాన్ని ఆరోపిస్తుంది, ద్రవిడ మోడల్ పేరుతో ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. బీజేపీపై కూడా విజయ్ విమర్శలు చేశారు. ద్వేషపూరిత, విభజన రాజకీయాలకు తాము వ్యతిరేకం అన్నారు. తాము రాజకీయ మర్యాదను కొనసాగిస్తానన్నారు. ఇకపై వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదని విజయ్ అన్నారు.లౌకిక, సామాజిక న్యాయ సిద్ధాంతాలే టీవీకే భావజాలం అని విజయ్ అన్నారు. పెరియార్ ఈవీ రామస్వామి, కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలి అమ్మాళ్ ఆశయాలతో పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు. రాజకీయ అనుభవం లేదని విమర్శిస్తున్నారని, కానీ అమితమైన ఆత్మవిశ్వాసంతో రాజకీయ స్పరంతో ఆడుకునే పిల్లల్లాంటివాళ్లం అన్నారు.బీజేపీ నిరంకుశత్వంతో వ్యవహరిస్తుందని విజయ్ విమర్శించారు. తన రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. నీట్ విద్యార్థిని ఆత్మహత్యను గుర్తు చేస్తూ నీట్‌పై టీవీకే వ్యతిరేక వైఖరిని విజయ్ ప్రకటించారు. పీక్ స్టేజీలో సినీ కెరీర్‌లో వదిలేసి ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తాను సినిమాల్లోకి వచ్చినప్పుడు కూడా అవమానించారని గుర్తుచేశారు. ఎంతో కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. ఎంజీఆర్, ఎన్టీఆర్ కూడా రాజకీయాల్లోకి వచ్చినప్పుడు విమర్శలను ఎదుర్కొన్నారన్నారు. వారిద్దరూ తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించారని తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీతో విజయం సాధిస్తామని ధీమావ్యక్తం చేశారు.




హైదరాబాద్ లో చోటు చేసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలపై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా ర్యాష్ డ్రైవింగ్ కారణంగా జరుగుతున్న ప్రమాదాలపై, న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది. హైదరాబాద్ లో అర్ధరాత్రి వేళ పలువురు యువకులు ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో, ఆ వీడియోలు సోషల్ మీడియాలో కూడా ఇటీవల వైరల్ అవుతున్నాయి. పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటున్నా, అక్కడక్కడా పలువురు యువకులు బైక్స్ తో హల్చల్ చేస్తున్నారు. అంతేకాకుండా ఈ క్రమంలో వారు ప్రమాదాల బారిన కూడా పడుతూ.. ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న ఘటనలు సైతం చోటు చేసుకుంటున్నాయి.ఇటువంటి రోడ్డు ప్రమాదాలపై జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రమాదాలపై న్యాయమూర్తి మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో 55 నుండి 60 వరకు పబ్బులు ఉన్నాయని, పబ్ లో బయట డ్రైవ్ లు పెట్టి, ప్రమాదాలను నివారించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లో ప్రతిరోజు ఏదో ఒక యాక్సిడెంట్ జరుగుతుందని, అటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బడా బాబులు సంపాదిస్తుంటే, వారి పిల్లలు పబ్బులలో హంగామా చేస్తూ.. ర్యాష్ డ్రైవింగ్ కు పాల్పడుతున్నట్లు తమ అభిప్రాయాన్ని న్యాయమూర్తి వెల్లడించారు. పబ్ లకు కొన్ని నిబంధనలు విధించాలని న్యాయమూర్తి, అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ కు సూచించారు.న్యాయమూర్తి వ్యాఖ్యలను గమనిస్తే.. తల్లిదండ్రులు పూర్తి స్థాయిలో పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. సరదాల పేరుతో యువకులు ప్రమాదాల బారిన పడకుండా చూడాల్సిన భాద్యత కూడా తల్లిదండ్రులపై ఉందన్న విషయాన్ని గుర్తించాలి. మనం చేసే తప్పిదంతో ఇతరులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నామన్న విషయాన్ని నేటి యువకులు కూడా గమనించాల్సిన అవసరం కూడా ఉంది.

# బాత్రూంలు కడిగాను, వంట చేశా..

మొదటి పేజి తరువాయి

వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన సమయంలో స్థానికులు ఒకరికొకరు ఏ విధంగా సహాయం చేసుకున్నారో చూసినట్లు వెల్లడించారు.మహారాష్ట్ర, జార్కండ్ అసెంబ్లీ ఎన్నికలతోపాటే వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక జరగనుంది. అయితే ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలపై ఎంత ఆసక్తి ఉందో వయనాడ్ బై పోల్‌పైనా అంతే ఆసక్తి నెలకొంది. అందుకు కారణం కాంగ్రెస్ పార్టీ తరఫున ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేయడమే. ఈ నేపథ్యంలో వయనాడ్‌లో గెలుపెవరిది అనేది ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజీవ్ గాంధీ హత్య తర్వాత తమ కుటుంబాన్ని పలకరించడానికి మదర్ థెరీసా వచ్చారని.. ఆ తర్వాత తాను ఆమె సంస్థ కోసం పనిచేసేందుకు వెళ్లినట్లు తెలిపారు.తన తండ్రి రాజీవ్ గాంధీ హత్యకు గురైన కొద్ది రోజుల అనంతరం.. తమ కుటుంబాన్ని ఓదార్చేందుకు మదర్ థెరీసా తమ ఇంటికి వచ్చారని ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. తోటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు సహాయం చేయాలనే మదర్ థెరీసా మాటలను వయనాడ్ రుజువు చేశారని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా వయనాడ్ ప్రజల ప్రేమకు ఎప్పటికీ తాను కృతజ్ఞతతో ఉంటానని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇటీవల తాను నామినేషన్ వేసేందుకు వచ్చినప్పుడు ఓ ఆర్మీ అధికారి తల్లి తనపై చూపిన అభిమానాన్ని తాను జీవితంలో ఎన్నటికీ మరచిపోలేనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పేదల సమస్యల గురించి ఆలోచిస్తుందని ప్రియాంక గాంధీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వ్యాపారవేత్తలైన తన స్నేహితులకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తున్నారని ఆమె ఆరోపణలు గుప్పించారు. వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13వ తేదీన జరగనుండగా.. నవంబర్ 23వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# సంతలో మద్యం అమ్మకాలు..!!

ఎక్సైజ్, పోలీసు అధికారులు రంగంలోకి దిగారు. వీడియోల ఆధారంగా విక్రయిస్తున్న వారిని గుర్తించి అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ సీఐ మణికంఠ రెడ్డి, తణుకు పట్టణ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.ఈ దాడుల్లో తణుకుకు చెందిన షేక్ మున్న, కొప్పిశెట్టి శివశంకర్, కొల్లి సుకన్యను అరెస్ట్ పోలీసులు ప్రకటించారు. నిందితుల వద్ద రూ.7,800 విలువైన 60 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తణుకులోని సంత మార్కెట్, పాతవూరు, సజ్జాపురం, కోనాల, దువ్వ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా కనిపిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంతలో మద్యం విక్రయిస్తున్న వారిని ఎక్సైజ్ పోలీసుల అరెస్టు చేశారు, అయితే వీరి వెనుక ఎవరున్నారో చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలతోనే గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని విమర్శిస్తున్నాయి.

సంతలో మద్యంపై రోజా ఫైర్

తణుకు సంతలో మద్యం విక్రయాలపై మాజీ మంత్రి రోజా స్పందించారు. జగనన్న విద్యాంధ్రప్రదేశ్ కోసం పనిచేస్తే..చంద్రబాబు రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మార్చేశారని సెటైర్లు వేశారు. ఏపీలో బెల్టుషాపులను ఎలా నిర్వహిస్తున్నారో చూడండని ఓ వీడియో పోస్టు చేశారు. చిన్నపిల్లల్ని.. విద్యార్థులని పెట్టి మద్యం అమ్మిస్తున్నారని మండిపడ్డారు."చంద్రబాబుకి ఓటేసిన ఆంధ్రప్రదేశ్ లోనే తణుకులో ఇలా విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు వెలిశాయి. టీడీపీ నేతలే మద్యం షాపులు, బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఇళ్ల మధ్యలో... మహిళలు నడిచేమార్గాల్లో... చిన్నపిల్లల్ని పెట్టి ఇలా మద్యం అమ్ముతున్నారు. ఇదేనా.. మంచి ప్రభుత్వం? ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి... ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి..పిల్లలని పెట్టి మద్యం అమ్మించడం భావ్యమేనా?" -మాజీ మంత్రి రోజా

# ఈవీల తయారీకి అనంతపురం అనువైన ప్రదేశం..

మొదటి పేజి తరువాయి



ఏపిలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.మా లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల సహాయ, సహకారాలు అవసరమని మంత్రి లోకేష్ అన్నారు. గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషిచేశారు, కియా, హీరో మోటార్స్ వంటి కంపెనీలను రాష్ట్రానికి రప్పించారు. ఇప్పుడు ఎలక్ట్రికల్ వెహికల్స్ తయారీ, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ రంగాలపై ఆయన దృష్టిసారించారు.ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా టెస్లా %జు౦% తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుందని వివరించారు. ప్రగతిశీల నాయకత్వంలో పరిశ్రమలకు అనుకూలమైన సులభతరమైన విధానాలు ఏపిలో అమలు చేస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాలను అమర్చడంలో భాగస్వామ్యం వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ ఆశయాలకు అనుగుణంగా రెన్యువబుల్ ఎనర్జీపై దృష్టిసారిస్తే సహకారం అందిస్తాం. ఆంధ్రప్రదేశ్ రాబోయే డేటా సెంటర్, ఐటి హబ్‌లకు వినూత్న బ్యాటరీ పవర్ స్టోరేజి పరిష్కారాలు అవసరం, టెస్లా ఎపికి వస్తే ఈ రంగంలో కీలకపాత్ర వహించే అవకాశం ఉంటుంది. రాష్ట్రవ్యాప్త ఈవి ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, సూపర్‌చార్జింగ్ టెక్నాలజీ అమలులో భాగస్వామ్యం వహించాలని కోరారు.ఆర్ అండ్ డి, ఇన్నోవేషన్‌లో కీలక పాత్ర పోషిస్తూ, స్థిరమైన ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిన టెస్లా... ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ లో పోర్టులు, హైవేలు, పట్టణాభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పిపిపి ప్రాతిపదికన భాగస్వామ్యం వహించే అవకాశాలను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ పెరోట్ జూనియర్ ను కోరారు.

# బిగ్ అప్డేట్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై రూ.895 కోట్ల రాయితీ నిధులు విడుదల

మొదటి పేజి తరువాయి



దీపావళి కానుకగా అక్టోబర్ 31న ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఏపీ సర్కార్ ప్రారంభించనుంది. ఈ పథకం అమలుకు ఇప్పటికే ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుపై మరో కీలక అడుగు పడింది. ఈ పథకానికి ప్రభుత్వం నిధులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ కంపెనీలు, పౌరసరఫరాల జాయింట్ అకౌంట్ కు రూ.895 కోట్లు విడుదల చేసింది. పట్టణ ప్రజలకు 24 గంటల్లో, గ్రామీణ ప్రాంత ప్రజలకు 48 గంటల్లో డీబీటీ విధానంలో లబ్దిదారులు అకౌంట్లలో నగదు జమ చేయనున్నారు. ఈ పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందించనుంది. ఈ పథకం అమలుకు రూ.2684 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.ఈ నెల 29 నుంచి లబ్దిదారులు ఉచిత సిలిండర్ కోసం బుక్ చేసుకోవచ్చు. ఈ పథకానికి ఆధార్ కార్డు, గ్యాస్ కనెక్షన్, తెల్ల రేషన్ కార్డు ఉంటే చాలని ప్రభుత్వం ప్రకటించింది. సిలిండర్ బుక్ చేసుకోగానే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్ఎంఎస్ వస్తుంది. లబ్దిదారులు ముందుగా సిలిండర్ కు నగదు చెల్లించి తీసుకుంటారు. సిలిండర్ పొందిన 24 గంటల నుంచి 48 గంటల మధ్య లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తారు.


# ప్రభుత్వం ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటుందా..?

మొదటి పేజి తరువాయి



వివాదాస్పద స్వామీజీ స్వరూపానందేంద్ర స్వామీజీకి చంద్రబాబు ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. స్వామిజీతో పాటు.. తిరుమలలోని అనేక అశ్రమాలు, ప్రయివేట్ గెస్ట్ హౌస్ ల నిర్మించిన వారి గుండెల్లో రైల్లు పరుగెత్తిస్తున్నాయి. మొత్తంగా టీటీడీ సబ్ కమిటి ఎలాంటి నివేదిక ఇవ్వనుంది.. ? ప్రభుత్వం ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటుందా.. ?అంటే తప్పదు..మొత్తంగా విశాఖ శారదపీఠం కు అనుకూలంగా ఇచ్చిన తీర్మానాన్ని రద్దు చేసి అక్రమ నిర్మాణాలపై చర్యలకు సిద్ధమైంది టీటీడీ. ఈ నేపథ్యంలో టిటిడి ఓ సబ్ కమిటిని నియమించింది. వారంలోపు నివేదిక ఇవ్వాలని అదేశాలు జారీ చేసింది. ఇందులో బాగంగా కమిటిలో డిప్యూటీ ఇవో, సిఈ, టిటిడి లీగల్ అధికారి, టౌన్ ప్లానింగ్ అధికారిని నియమించారు. తిరుమలలో అశ్రమాలతో పాటు గెస్ట్ హౌస్ ల వివరాలు కూడా నివేదిక ఇవ్వాలని అదేశించింది. నివేదిక వచ్చిన తర్వాత నిర్ణయం ఎలా ఉంటుందో అన్న చర్చ ఇప్పుడు తిరుమలలో మొదలయింది.2005 ఫిబ్రవరిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తిరుమలలోని గోగర్భం జలాశయ ప్రాంతంలో శారదా పీఠానికి ఐదు వేల చదరపు అడుగల భూమిని 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చారు. టీటీడీ నిబంధనలు పాటించి అక్కడ నిర్మాణాలు చేపట్టాలని టీటీడీ అధికారులు శారదా పీఠం నిర్వహకులకు సూచించారు. కానీ అది 2023 వచ్చే సరికి ఏకంగా 19,999 అడుగుల స్థలంలో నిర్మాణాలు చేపట్టింది. అంటే మూడంతస్తుల నిర్మాణానికి అనుమతులు తీసుకోని ఐదంతస్తులు నిర్మించారు. దీంతోపాటు గోగర్భం డ్యాం నుంచి వచ్చే కాలువను 30 అడుగుల మేర అక్రమించారు.ఈవిధంగా అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడితే 30 లక్షలు జరిమానా టిటిడి కట్టించుకుంది. దీంతో పాటు టిటిడి పాలక మండలి ఓ తీర్మానం చేసి మరి అక్రమ కట్టడాలను క్రమబద్దీకరణ చేశారు. ఇదే క్రమంలో విశాఖ శారదపీఠం అశ్రమ అక్రమ దందాలపై 2022లో హిందు సంఘాలకు చెందిన ఓంకార్ అనే న్యాయవాది హైకోర్టును అశ్రయించారు. దీనిపై కోర్టు ఓ న్యాయవాదితో కమీషన్ ఏర్పాటు చేసింది. అక్రమంగా కట్టడాలు నిర్మించారని నిర్ధారించి హైకోర్టుకు నివేదిక ఇచ్చారు. అయితే హైకోర్టు తర్వాత ఎలాంటి చర్య తీసుకోలేదు. దీనిపై స్వామీజీలు ,హిందు సంఘాల అందోళనపై టిటిడి ,ప్రభుత్వం స్పందించలేదు. అంతా కరెక్టు.. మేము జరిమానా కట్టించుకున్నామని హైకోర్టుకు సైతం నివేదిక ఇచ్చింది. ఇదే సమయంలో తిరుమలలో ఉన్న మిగతా మఠాలు ఏ స్థాయిలో అనుమతులు తీసుకున్నాయో ఎంత అక్రమించాయనేది టిటిడి రెవెన్యూ ఓ నివేదిక ఇచ్చింది. ప్రతి మఠం అంతో ఇంతో అక్రమించిందనేది బయటపడింది.తిరుమలలో ఇతర మొత్తం 23 మఠాలు ఉన్నాయి. వీటిలో మెజార్టీ మఠాలు తమకు కేటాయించిన స్థలం కంటే ఎక్కువ స్థలంలో నిర్మాణాలు చేపట్టారు. వీటన్నింటి పై సమగ్రంగా విచారణ చేసింది టీటీడీ. తర్వాత చర్యలు మాత్రం తీసుకోలేదు. అయితే మాజీ టిటిడి బోర్డు చైర్మన్ ఏర్వేడు వ్యాసాశ్రమం వెనుక వైపు కర్నాటకు చెందిన ఓ మఠానికి అనుమతులు ఇచ్చారు. అందులో కేవలం మఠాన్ని మాత్రమే నిర్మించారు. అక్కడి వరకు బాగానే ఉన్నా.. తిరుమలలో వన్ ప్లస్ త్రి నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఉండగా ఏకంగా ఐదంతస్తుల నిర్మాణం చేశారు. దీంతో శారద పీఠం తర్వాత నెక్స్ట్ చర్య ఈ మఠం మీదేనని టాక్ నడుస్తోంది.ఇక్కడ మరో ఇంట్రస్టింగ్ పాయింట్ ఎంటంటే.. తిరుమలలో 30 మఠాలు ఉండగా ఇందులో 15 మఠాలలో వివహాలు జరుగుతుంటాయి. కళ్యాణమండపం లేక పోయిన హాలులో నిర్వహిస్తారు. మ్యారేజ్ కాంట్రాక్టర్లు చాలామంది ఈమఠాలలో వివాహం నిర్వహిస్తారు. ముఖ్యంగా పీఠాధిపతులు సంవత్సరానికి 50 నుంచి కోటి రూపాయల వరకు లీజు దారులనుంచి వసూలు చేస్తారు. దీంతో పాటు మఠాదిపతులు ,శిష్యులు సంవత్సరానికి ఒకటి రెండు సార్లు వస్తుంటారు, పోతుంటారు. ఈ రకంగా కేవలం మఠాలతోనే ఇక్కడి మఠాధిపతులు ఏకంగా 500 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా.

# యుద్ధాన్ని ఆపే సత్తా మోదీకి ఉంది



కీవ్: ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే సత్తా భారత ప్రధాని మోదీకి ఉందని ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ పేర్కొన్నారు. దీని ద్వారా ఆయనకే కాదు, అంతర్జాతీయంగాను భారత్ ప్రతిష్ట పెరుగుతుందన్నారు. టైమ్స్ ఆఫ్ ఇండియాకు జెలెన్‌స్కీ ఇటీవల ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉక్రెయిన్ సంక్షోభానికి సంబంధించిన పలు విషయాలను ఆయన ప్రస్తావించారు. ప్రధాని మోదీ జోక్యంతో ఉక్రెయిన్, రష్యాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయా అన్న ప్రశ్నకు జెలెన్‌స్కీ..'ప్రధాని మోదీ దీనిని నిజం చేయగలవనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు భారత్‌లోనే చర్చలు జరగొచ్చు. అయితే, యుద్ధం మా గడ్డపై జరుగుతున్నందున మేమిచ్చే షరతులకు లోబడే సంప్రదింపులు జరగాలి'అని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నిస్తానన్న మోదీ ప్రకటనపై జలెన్ స్కీ..మాటలు కాదు, చేతలు అవసరమన్నారు. 'జనాభాపరంగా, ఆర్థికంగా, పలుకుబడిపరంగా భారత్ పెద్ద దేశం. అలాంటి దేశానికి ప్రధాని అయిన మోదీ..యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తామని కేవలం మాటగా చెప్పడం సరికాదు. యుద్ధాన్ని ఆపేందుకు పలుకుబడిని ఉపయోగించాలి. రష్యాను ఆర్థికంగా దెబ్బకొట్టాలి. ఆదేశం నుంచి చౌకగా దొరుకుతున్న చమురును, రక్షణ రంగ ఉత్పత్తులను కొనరాదు. ఫలితంగా ఆ దేశ యుద్ధ సామర్థ్యం దెబ్బతింటుంది'అని తెలిపారు. యుద్ధం సమయంలో ఎత్తుకుపోయిన మా చిన్నారుల్లో కనీసం వెయ్యి మందినైనా తిరిగి మాకు ఇచ్చేలా మోదీ రష్యాపై తన పలుకుబడిని ఉపయోగించాలన్నారు.

### తటస్థత అంటే రష్యా వైపు ఉన్నట్టే

'యుద్ధం జరుగుతున్న సమయంలో తటస్థంగా ఉండటమంటే రష్యా పక్షాన ఉన్నట్లే అర్థం. దురాక్రమణదారు, బాధిత దేశం మధ్య తటస్థత అనేదే ఉండదు. అలా ఉండటమంటే పరోక్షంగా రష్యాకు మద్దతివ్వడమే'అని జెలెన్‌స్కీ అభిప్రాయపడ్డారు. 'బ్రిక్స్ శిఖరాగ్రంలో పాల్గొన్న నేతలు కూడా సంక్షోభం సమసేందుకు సహకరిస్తామని చెప్పారు. నా దృష్టిలో అది కూడా మాకంటే రష్యాకే ఎక్కువగా అనుకూలంగా ఉన్నట్లు భావిస్తున్నా'అన్నారు. 'అంతేకాదు, సౌదీ అరేబియా, బ్రెజిల్ వంటి దేశాల నేతలు రానందున బ్రిక్స్ శిఖరాగ్రం విఫలమైనట్లే లెక్క. ప్రపంచాన్ని పుతిన్ పశ్చిమ అనుకూల, బ్రిక్స్ అనుకూల దేశాలుగా విభజించాలనుకుంటున్నారు. అందుకే, బ్రెజిల్, చైనాలు తీసుకువచ్చిన శాంతి ప్రతిపాదనలను సైతం తిరస్కరించారు. ఈ పరిణామం చైనా, బ్రెజిల్‌లకు చెంపపెట్టు వంటిది'అని చెప్పారు.

# తమిళ రాజకీయాల్లో సంచలనంగా 'విజయ్' పార్టీ..

అన్నా డీఎంకే స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

మరో ఎంజీఆర్ అవుతారా?

సినీ రంగానికి చెందిన వారిని రాజకీయంగా ఆదరించడం తమిళనాడులో కొత్తేమీ కాదు. ఒకప్పటి ప్రముఖ నటుడు ఎంజీ రామచంద్రన్ సినీ నేపథ్యం నుంచి వచ్చి అన్నా డీఎంకే పార్టీని స్థాపించి విజయవంతమయ్యారు. మాజీ ముఖ్యమంత్రులు కరుణానిధి, జయలలితకు సైతం సినీ నేపథ్యం ఉంది. సినీ ప్రముఖులను ఆదరించడమే కాదు తిరస్కరించిన చరిత్ర కూడా తమిళులకు ఉంది. విజయ్‌కాంత్, కమల్ హాసన్ లాంటి హీరోలు రాజకీయంగా రాణించలేకపోయారు. ఈ నేపథ్యంలో విజయ్ మరో ఎంజీఆర్ అవుతారా? లేదా విజయ్‌కాంత్, కమల్ హాసన్‌లా మిగిలిపోతారా? అనేది మరో 18 నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలు తేల్చేయనున్నాయి.



ప్రత్యామ్నాయ సిద్ధాంతానికి ఆదరణ ఉంటుందా?

తమిళనాడులో దశాబ్దాలుగా ద్రావిడవాద రాజకీయాలే రాజ్యమేలుతున్నాయి. ఈవీ రామస్వామి పెరియార్, అన్నాదురై సిద్ధాంతాలు, ఆశయాల ఆధారంగా పార్టీలు నడుస్తున్నాయి. ఈ విషయంలో విజయ్ కొంత భిన్నమైన సిద్ధాంతాన్ని ఎంచుకున్నారు. తనకు ద్రావిడవాదం, జాతీయవాదం రెండు కళ్ల లాంటివని విజయ్ ప్రకటించారు. పెరియార్, కే కామరాజ్, బీఆర్ అంబేద్కర్ వంటి నాయకుల ఆలోచనలే తనకు స్ఫూర్తి అని చెప్పినప్పటికీ తనది నాస్తికవాదం కాదని విజయ్ స్పష్టం చేశారు. తద్వారా ద్రావిడవాదం, నాస్తికత్వాన్ని నమ్ముకునే డీఎంకేకు, జాతీయవాదం, మతాన్ని నమ్ముకునే బీజేపీకి భిన్నంగా విజయ్ వెళ్తున్నారు. ఈ కొత్త వాదానికి తమిళుల ఆదరణ లభిస్తుందా అనేది చూడాల్సి ఉంది.

# సుజాత విద్యానికేతన్ హై స్కూల్లో హరిత దీపావళి వేడుకలు

## ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ




హసన్ పర్తి మండలం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):కాలుష్య రహిత పర్యావరణం కోసం హరిత దీపావళి. పండుగ వేడుకలను రోజున 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు పర్యావరణ మిత్ర ఎన్జీసీ యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ మన భారతీయులు జరుపుకునే అనేక పండుగలలో అత్యంత భక్తిశ్రద్ధలతో విశిష్టమైన పూజాదికాలతో, దీపాల వరుసలతో దీపాలు వెలిగించి నిర్వహించుకునే అతి పెద్ద పండుగ దీపావళి అని ఈ దీపాల పండుగను




కాలుష్య రహిత దీపావళిగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి పండుగ సందర్భంగా ప్రమాదకరమైన రసాయనాలు బేరియం, సల్ఫర్ నైట్రేట్, ఆర్ సెనిక్ మెగ్నీషియం, సోడియం, సీసం తదితరాలతో కలిపిన బాణసంచా కాల్చడం వలన హృద్రోగాలు, మూత్రపిండ వ్యాధులు, మెదడుతో పాటు దేహంలోని ప్రతి అవయవం పైన దుష్ప్రభావాలు చూపుతాయి, టపాసులు పేల్చినప్పుడు 160 -200 డిసిబుల్ల శబ్దాలు వెలువడి చెవుల్లోని కర్ణభేరి దెబ్బ తినడం గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుందని ఈ టపాసులు కాల్చడం వలన శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడి వాతావరణంలో స్వచ్ఛమైన గాలి లభించక ప్రజలందరూ శ్వాసకోశ ఇబ్బందులు, ఉబ్బసము మొదలగు వ్యాధులకు గురవుతున్నారని గాలి కాలుష్యం వల్ల మానవాళికే కాక జంతువులు పక్షులకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాబట్టి ప్రమాదకర రసాయనాలు వాడని హరిత టపాసులు కాల్చి కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలనితెలిపినారు. మన మిత్రులు, బంధువులు చుట్టుపక్కల వారికి ఈ విషయాలు తెలియజేసి బాణసంచా కాల్చని హరిత దీపావళి జరుపుకోవాలని విద్యార్థులకు తెలిపినారు. ఈ సందర్భంగా మన పాఠశాల పర్యావరణ మిత్ర పాఠశాల కావున గత 30 సంవత్సరముల నుండి పర్యావరణ పరిరక్షణకు అనేక కార్యక్రమాలు చేపట్టి జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో సుమారు 60 వేల అవార్డులు పొందడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఐదుగురు కేంద్ర మంత్రులు ఇద్దరు గవర్నర్లు ఇద్దరు ముఖ్యమంత్రులచే అవార్డులు తీసుకున్న భారతదేశంలోనే ఏకైక పాఠశాలగా మన పాఠశాల గుర్తింపు పొందినదని పర్యావరణ మిత్ర అవార్డు జాతీయ స్థాయిలో ఆరుసార్లు తీసుకున్నామని తెలిపినారు ఈ సందర్భంగా విద్యార్థులు దీపాలు వెలిగించి పూలతో పాఠశాలను అలంకరించి హరిత దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, రాధా కుమారి, అరుణ ,సిహెచ్ సంధ్య ,జీ సంధ్య, సిహెచ్ సుచిత్ర ,ప్రవళిక, సరిత సుధారాణి, భవాని ,వెంకటేశ్వర్లు, ప్రవీణ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్ర దివ్యాంగుల సేవ సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు కందుల వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):ఈరోజు ప్రకాశం జిల్లా పొదిలి వాస్తవ్యులు శ్రీ కీర్తిశేషులు కందుల వెంకట్ రెడ్డి పుట్టినరోజు ఈ పుట్టినరోజు సందర్భంగా వారి కుమార్తె శ్రీ లక్ష్మీ చాయ గారు నిరుపేదలకు భోజన పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భోజనాన్ని నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో పొదిలి పంచాయతీ ఆఫీస్ సమీపంలో తిరుగుతున్న నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. భోజనం అందుకున్న నిరుపేదలు వెంకట్ రెడ్డి గారి కుటుంబాన్ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు రాధ తదితరులు పాల్గొన్నారు

# నందిగామ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం

## ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




ఎన్టీఆర్ జిల్లా,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): నందిగామ,అక్టోబర్ 29:గత టిడిపి హయాంలో నందిగామ ను అభివృద్ధి పథంలో నడిపించామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక బాబు జగజీవన్ రావు భవనము నందు నందిగామ పురపాలక కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు. దానికి కావలసిన విధంగా మౌలిక వసతులు సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇంటింటికి కులాయి వంటి పనులను గత ఐదేళ్ల వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కౌన్సిలర్లు అధికారుల అందరి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. రెండు దశాబ్దాలు కాలంలో ఎన్నడూ చూడని అకాల వర్షాలు వరదల వలన నియోజకవర్గం అతలాకుతలమైందని అన్నారు. ఆ సమయంలో అధికారులు సమయస్ఫూర్తితో పని చేశారని అభినందించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందని అన్ని పనులు కార్యరూపం దాలుస్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో చిరు వ్యాపారులపై కొరడా ఝులిపించిన ఆసీలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేది దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నందిగామ పట్టణంలో పూర్తిగా అన్ని రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణం చేయటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# టైటిల్ : 2047 కల్లా ప్రపంచంలోనే భారతదేశాన్ని శక్తివంతమైన ఆర్థిక దేశంగా ప్రధాని మోదీ తీర్చిదిద్దారు : ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

## రోజ్ గార్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు

## ఉద్యోగలకు నియామక పత్రాలు అందజేత



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతో పాటు ముఖ్యంగా డిఫెన్స్ రంగంలో మన దేశం మరింత ధృడంగా ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో కానుంది. వికసిత్ భారత్ అనే నినాదంతో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక శక్తి చేయాలనే తలంపు ప్రధానమంత్రి మోదీ ఎన్నో కార్యక్రమాలు యువత కోసం ప్రవేశపెట్టారు. ప్రపంచంలో భారతదేశాన్ని 2047 కల్లా ఒక శక్తివంతమైన ఆర్థిక దేశం ప్రధాన మంత్రి మోదీ తీర్చిదిద్దుతారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రైల్వే ఆడిటోరియం లో పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన (పి.ఎం.ఆర్.వై) ప్రధాన మంత్రి రోజ్ గార్ మేళా ట్రాంచ్ -1 (ఫేస్ -) కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావు తో ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించిన మొత్తం 185 మందికి నియామక పత్రాలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఇవ్వటం జరిగింది. విజయవాడ పరిధిలో 151 మంది పోస్టల్ డిపార్ట్మెంట్, రైల్వే స్ నుండి 10 మంది,స్కూల్ అఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 15 మంది , ఎఫ్.సి.ఐ నుండి 6 గురు, ఐ.వో.బి నుండి 3 గురికి నియకపత్రాలు అందించటం జరిగింది. నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగస్తులకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం నిత్యావసర వస్తువులు ఎగుమతి చేసే స్థాయికి భారత్ దేశం ఎదిగింది.. శక్తివంతమైన భారత దేశ నిర్మాణం కోసం రోజ్ గార్ మేళాలో అపాయింట్ మెంట్ లెటర్స్ పొందినవాళ్లు పనిచేయాలని పిలుపునిచ్చారు . ప్రధాని నరేంద్ర మోడీ యువ భారత్ చెయ్యటం లో ఎమ్.ఎస్.ఎమ్.ఈ , రోజ్ గార్ మేళా, సిల్క్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇక వడోదరా టాటా వారి ఆధ్వర్యంలో ఎయిర్ క్రాఫ్ట్ యూనిట్ ను ప్రారంభించటం జరిందని తెలిపారు. తప్పకుండా 2047 లో ప్రపంచ దేశలలో మన దేశం ఆర్థిక దేశం గా ప్రధాన మంత్రి మోడీ నాయకత్వం లో అవుతుందన్నారు..దేశ వ్యాప్తంగా 40 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా ద్వారా 51 వేల మందికి అపాయింట్మెంట్ లెటర్స్ అందజేయటం జరిగిందని తెలిపారు. రోజ్ గార్ మేళాలో నియమాక పత్రాలు అందుకుంటున్న ఉద్యోగులు చాలా అదృష్ట వంతులు..వీరికి సిల్క్ డెవలప్ మెంట్ ఇండియా ద్వారా శిక్షణ పొందుతారని తెలిపారు. కర్మయోగి ప్రారంభ కింద 1400 కోర్సులు శిక్షణ తీసుకుంటారన్నారు..గతంలో ఉద్యోగంలో చేరే వారికి ఇలాంటి శిక్షణ వుండేది కాదు. శిక్షణ లో మీరు సాంకేతికంగా కూడా నైపుణ్యం సాధించి దేశాభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కట్టే ట్యాక్స్ తోనే మనం జీతాలు తీసుకుంటున్నాం మన జీవితాలు వాళ్ల కట్టే ట్యాక్స్ మీదే ఆధాపడి వున్నాయి..అందరూ ప్రజా సేవలో నిమగ్నమై వుండాలి.అనంతరం ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశంలో పలు రంగాలు దృఢంగా అవుతున్నాయన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ, రోజ్ గార్ మేళా కార్యక్రమాలతో యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒకే రోజు 51 వేల మందికి ఉద్యోగాల నియామక పత్రాలు ఇవ్వటం ఎప్పుడు చూడలేదని..ఇదొక రికార్డ్ అని చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయవాడ రీజనల్ పోస్ట్ మాస్టర్ జనరల్ దేవి రెడ్డి శ్రీధర్ మూర్తి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే.ప్రకాష్, రైల్వే డి.ఆర్.ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ , బి.ఎస్.ఎన్.ఎల్ మేనేజర్ ఎం. శేషాచలం పాల్గొన్నారు.

# దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జక్కిరెడ్డి డాలి సహస్ర పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు భోజనం పంపిణీ



అక్టోబర్ / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):ఈరోజు జక్కిరెడ్డి డాలి ప్రసన్న పాప పుట్టినరోజు పాప పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మ నాన్నగారు మరియు కుటుంబ సభ్యులు నిరుపేదలకు భోజన పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనాన్ని దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజీ రోడ్డులోని శ్రీపతి నగర్ లో నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగింది. భోజనం అందుకున్న ప్రతి ఒక్కరు పాపని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు మరియు ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సెక్రటరీ ఆఫ్ లా ఆఫీసర్ ను కలిసిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):మక్తల్ లో కోర్టు మంజూరుకు ఇటీవలే ప్రభుత్వం నుండి అనుమతులు మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి చొరవతో వచ్చాయి. ఈ నేపథ్యంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం హైదరాబాదులోని సెక్రెటేరియల్ లో సెక్రటరీ ఆఫ్ లా ఆఫీసర్ ను కలిశారు. కోర్టు ఏర్పాటు విషయంలో ఫైనాన్షియల్ అప్రూవ్మెంట్ ప్రొసీడింగ్స్ ఇవ్వాలని ఆఫీసర్ ను కోరారు. ఈ సందర్భంగా ఆఫీసర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఫైనాన్స్ కాపీని అందజేస్తానని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు. లా ఆఫీసర్ ను కలిసిన వారిలో మక్తల్ న్యాయవాదులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## నవ యువ చైతన్యం (ఎన్ వై సి)బృందం అధ్యక్షుడు డి.రాజు




అమరచింత వనపర్తి జిల్లా / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):అమరచింత మండలం నందిమల్ల గ్రామంలో నవ యువ చైతన్యం ఆధ్వర్యంలో ,మై భారత్ - జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఎక్ పెడ్ మా కా నామ్,అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి "అనే కార్యక్రమం స్థానిక (ఎం పి యు ఎస్ )ప్రాథమిక పాఠశాల లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోయడం జరిగింది . సేవ బృందం అధ్యక్షుడు దోమర్ల రాజు,మునెప్ప లు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతీ ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం వలన ప్రకృతి కాలుష్యాన్ని జయించిన వారిమౌతామని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల శృతి, అనిత, మౌనిక, అఖిల్, మైకేల్, మనోహర్ మానస తదితరులు పాల్గొన్నారు.

# 01 ఆర్ పి ఎల్ న్యూస్ ఫైల్

## గ్రాడ్యుయేషన్ ఎన్నికలకు

## ఓటర్లుగా నమోదు చేయిస్తున్న టిడిపి నాయకులు



రేపల్లె / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):గౌరవనీయులు మన ప్రియతమ నాయకులు రెవిన్యూ అండ్ స్టాంప్స్ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్ మరియు వారి సోదరులు అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం మండల సీనియర్ టిడిపి నాయకులు మరియు నిజాంపట్నం గ్రామ అధ్యక్షులు బొమ్మిడి రామకృష్ణ నిజాంపట్నం మండలం తెలుగుదేశం ప్రొఫెషనల్ వింగ్ ఇమ్రాన్ ఖాన్ నిజాంపట్నం పంచాయతీలో గల బీసీ గురుకుల పాఠశాల ఎస్సీ గురుకుల పాఠశాల జడ్పీ హైస్కూల్ వికాస్ పబ్లిక్ స్కూల్ మరియు తదితర ప్రాంతాలకు వెళ్లి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్ ఎన్రోల్మెంట్ గురించి వివరించి వారందరికీ ఓటర్ ఎన్రోల్మెంట్ ఫార్మ్ ఇచ్చి మరలా రేపు వచ్చి కలెక్ట్ చేసుకుందామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహమూర్తి బొమ్మిడి నాగరాజు జోసెఫ్ కాగిత బొమ్మిడి వెంకటేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు01 ఆర్ పి ఎల్ ఫోటో రైట్ అప్ ఓటరు నమోదు పత్రం అందజేస్తున్న బొమ్మిడి రామకృష్ణ

# అంగరంగ వైభవంగా స్వామి వారి గ్రామోత్సవం



వేటపాలెం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): మండల పరిధిలోని కలియుగ ప్రత్యక్ష దైవం అఖిలాండ బ్రహ్మాండ నాయకుడు శ్రీ రాజ్యలక్ష్మి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గ్రామోత్సవం ఆదివారం రాత్రి 9 గంటలకు అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు నిర్వహింనట్టు తెలిపారు. ఈనెల 15వ తేదీ జరగవలసిన గ్రామ మహోత్సవం వర్షాల కారణంగా వాయిదా వేసి కార్యక్రమాన్ని ఆదివారం పునః ప్రారంభించినట్లు దేవస్థాన అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు తెలిపారు. దసరాశరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ వేంకటేశ్వర భక్త సమాజం





ఆధ్వర్యంలో జగిరిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రాజ్యలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేస్వర స్వామికి ప్రత్యేక పూజల అనంతరం పూలతో అలంకరించిన చలువచప్రంలో ఉభయ దేవేరులతో శ్రీనివాసుడు వేటపాలెం గ్రామ పురవీధుల్లో ఊరేగారు. గ్రామోత్సవంలో మంగళవాయిద్యాలతో, బాణసంచాలతో, విద్యుత్ దీపపు కాంతులతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా స్వామివారికి దారిపొడవునా భక్తులు హారతులతో నీరాజనం పలికారు. మొబైల్ మ్యూజికల్ నైట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువకుల ఆనంద నృత్యాలతో వేంకటేశ్వర స్వామి గ్రామోత్సవం తెల్లవార్లూ కొలహాలం జరిగింది. ఈ కార్యక్రమాని కి దేవస్థాన అధ్యక్షులు పొగడదండ వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు సాయని. లక్ష్మీనారాయణ, బాణాల ఉమామహేశ్వరరావు, కార్యదర్శి అందె రవికుమార్, సహ కార్యదర్శి రంగిశెట్టి సాంబశివరావు, అందె శ్రీనివాసరావు, కోశాధికారి పొగడదండ వెంకటరమణ, పొగడదండ వెంకటేశ్వర్లు, జిడుగు మస్తాన్, గోపు ఏడుకొండలు, పల్లక సత్యనారాయణ, సాబినేని లలితబాబు, అందె కృష్ణ, కాయల వెంకట్రావు, నున్న రోశయ్య, యాద సుబ్బయ్య అందే అంజయ్య పల్లక రామకృష్ణ, బాణాల రాజారావు గంట సీతారామాంజనేయులు చుండూరి అర్జున్ రావు కమిటీ సభ్యులు శ్రీ వెంకటేశ్వర యువజన సంఘం భక్తులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ ప్రధానం




పొన్నూరు/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కొమ్మోజు లోవరాజు అనే అధ్యాపకుడికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందించిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ఇంప్లిమెంటేషన్ ఆఫ్ యాన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ బేస్డ్ క్లౌడ్ ఎనేబుల్డ్ సర్వీస్ ఫర్ స్మార్ట్ అగ్రికల్చర్ మోనిటరింగ్ అండ్ డెసిషన్ మేకింగ్ సిస్టమ్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్, అసోసియట్ డీన్ ఏఏఏ డాక్టర్ వి. విజయరాఘవన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన కొమ్మోజు లోవరాజును వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# క్యూబా కు సంఘీభావంగా ప్లే కార్డుల ప్రదర్శన....

## అమెరికన్ సామ్రాజ్యవాదం క్యూబా పై విధిస్తున్న ఆంక్షలను తొలగించాలి.... -సిఐటియు...



రామగుండం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):సిఐటియు కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తేదీ 29.అక్టోబర్.2024న. సీఐటీయూ ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో... ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో క్యూబాకు సంఘీభావంగా ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అమెరికాకు సమీపంలోనే ఉన్న సోషలిస్టు క్యూబా దేశం పై అమెరికా అనేక ఆంక్షలు విధిస్తూ, క్యూబా ప్రజలకు నిత్యావసరాలు, మందులు వంటి అందుబాటులో లేకుండా ప్రజలకు అనేక ఇబ్బందులను కల్పిస్తున్నది. ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి ఆర్థిక సహాయాన్ని పొందకుండా, ఎగుమతులు దిగుమతులు మీద ఆశలు విధిస్తూ, కక్ష సాధింపులకు పాల్పడుతుంది. అంతేకాకుండా ఆ దేశ ప్రభుత్వాన్ని కూల్చడానికి అనేక కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నది. అందుకే క్యూబా దేశ ప్రజానీకానికి అండగా సంఘీభావాన్ని తెలియజేసింది. ఈ సందర్భంగా అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని, క్యూబా పై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని నినాదాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, సిఐటియు నాయకులు ఎన్.బిక్షపతి, నాంసాని. శంకర్, ఎం. రామాచారి, అక్కపాక శంకర్, టి. రవీందర్, కేకే .రాజయ్య , గన్నె .రాజయ్య, అశోక్, సంజీవ్, పి. రాజేష్, వి.శేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ పి ఎల్ న్యూస్ ఫైల్

## గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో ఎన్ఆర్ఈజీఎస్ పనులు గుర్తింపు



రేపల్లె / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):ప్రజల భాగస్వామ్యంతో పనులు గుర్తింపు కార్యక్రమం బొర్రా వారి పాలెం సచివాలయ ప్రాంగణంలో జరిగింది ఈ కార్యక్రమానికి జి జయ చంద్ర కుమార్ జె.యి ఎ.పి.ఓ మాట్లాడుతూ ప్రజలందరి ఆమోదం ఈతో పంచాయతీ పరిధిలోని కాలవలు వివిధ రకాల పనుల గుర్తింపు ఈ కార్యక్రమంలో జరుగుతుందని 2025 2026 కు సంబంధించి సోషల్ మ్యాప్ మరియు సీజనల్ మ్యాప్ ట్రాన్సిట్ వాక్ మ్యాప్ ద్వారా ప్రజలకు వివరించటం జరిగింది. దీనిలో భాగంగా సర్పంచ్ కేసన సోమయ్యనాగ ముత్యాలమ్మ మాట్లాడుతూ మహాకూటమి ప్రభుత్వంతో పనులన్నీ ప్రజలకు చేరువయ్యారని కొని ఆడారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఎంత ఎక్కువ చేస్తే గ్రామానికి అంత ప్రయోజనం చేకూరుతుందని తెలియజేశారు పనులు లేని సమయంలో కూలీలు వలసలకు వెళ్లకుండా ఎన్.ఆర్ ఈజీఎస్ పనులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు ఈ పనులు వలన వలస కూలీలుగా మారాల్సిన అవసరం ఉండదు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరాస్వామి వీఆర్వో సుభాని తెలుగుదేశం నాయకులు శ్రీరామమూర్తి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.02 అర్ పి ఎల్ ఫోటో రైట్ అప్ మాట్లాడు తున్న జే ఇ జయచంద్ర కుమార్

## ఎస్ జి ఎఫ్ ఖో ఖో
## అండర్ 14 జట్టుకు ఎంపికైన ఆత్మకూరు బాలిక



ఆత్మకూరు వనపర్తి జిల్లా / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): ఎస్ జి ఎఫ్ ఖోఖో అండర్ 14 బాలికల విభాగంలో ఆత్మకూర్ జట్టు తరపునుంచి ఉమ్మడి మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ కి కావ్య ఎనిమిదవ తరగతి జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హైస్కూల్ నుంచి సెలెక్ట్ కావడం జరిగింది. ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి తెలుగు ఎంపికైనట్లు కోచ్ ఖాదర్ ఫిజికల్ డైరెక్టర్ సంతోషి మురళి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ కొండాపురం బాలరాజు బాలికలు అభినందించారు.

## భూ సమస్యల పరిష్కార వేదిక రీసర్వే గ్రామసభలు



మొగల్తూరు / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): భూ యజమానులు, రైతుల సమస్యలను సత్వర పరిష్కారానికే కూటమి ప్రభుత్వం రీ సర్వే గ్రామ సభలు నిర్వహిస్తోందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. మంగళవారం కొత్త పాలెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు, భూ యజమానులు తమ భూమికి సంబందించిన రికార్డులు రెవెన్యూ పరంగా ఆన్లైన్ లో సక్రమంగా ఉన్నాయా, అడంగళ్ దస్తావేజుకు అనువుగా ఉందా అనేది రైతులు పరిశీలించుకుని ఏమైనా సమస్య లున్నా, ఆన్లైన్లో భూ యజమాని పేరు తప్పులు ఉన్నా వాటిని ఈ రీ సర్వే గ్రామ సభ ద్వారా సవరణ చేయిం చుకోవచ్చున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ లు రాష్ట్ర అభివృద్ధి, సం క్షేమం కోసం ఇతోదిక కృషి చేస్తున్నారని వివరిస్తూ రైతాంగ సమస్యలు పరిష్కారానికి ఈ గ్రామ సభలు ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులను రైతుల చెంతకు తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు న్నట్లు ఆయన వివరించారు. రీ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని భూ యజమానులు ఈసభల ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. రైతుల నుండి 81 వినతులు అధికారులు రీ సర్వే గ్రామ సభలో స్వీకరించారు. ఈ సభకు తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ అధ్యక్షత వహించగా సభలో సర్పంచ్ లోకం నాగలక్ష్మి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, ఉప సర్పంచ్ ఆకన రామ కోటేశ్వరరావు, జనసేన, టీడీ పీ నాయకులు కొల్లాటి గోపి, కొత్తపల్లి రాంబాబు, గరగ పెద్దిరాజు, దూసనపూడి శ్రీనివాస్ , రంగిశెట్టి.నాగ రాజు రెవెన్యూ సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నాం భోజనం తనిఖీ చేసిన తహసిల్దార్.



పొన్నూరు / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం వెల్లలూరు గ్రామం జిల్లా పరిషత్ పరిషత్ పాఠశాలలో మంగళవారం మండల తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మధ్యాహ్నాం భోజనాన్ని తనిఖీ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కొరకు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా !లేదా! ఏ విధంగా ఉన్నదని తనిఖీ చేశారు. విద్యార్థులను భోజన0 నాన్యత గురించి విచారించగా వారు సంతృప్తి వ్యక్త0 చేశారు.

## 105వ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి.



పొన్నూరు / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):పొన్నూరు సిపిఐ కార్యాలయం లో మంగళవారం ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది .ఈ సమావేశ0నకు గుంటూరు జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి ఆరేటి రామారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ నాటికి ఏఐటియుసి ఆవిర్భవించి 105 సంవత్సరాలు అవుతుందని ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు, కార్యకర్తలు అక్టోబర్ 31 తేదీ నాడు వాడవాడల జెండాలు ఎగరవేసి పండుగ వాతావరణ సృష్టించాలని పిలుపునిచ్చారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 వ తేదీ నాడు బొంబాయి నగరంలో ఏఐటీయూసి ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ గా యూనియన్ ని స్థాపించి ఆనాడు జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులందరినీ మమేకం చేయటం కొరకు తీసుకున్న నిర్ణయం లో భాగంగా కార్మిక సంఘాలను దేశవ్యాప్తంగా నిర్మించి కార్మిక సంఘాల ద్వారా కార్మికులను స్వాతంత్ర పోరాటంలో మమేకం చేసి స్వాతంత్రం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగించి 44 కార్మిక చట్టాలను సాధించిన ఘనత ఒక్క ఏఐటియుసి కె దక్కుతుందన్నారు. ఈనాడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 3సారీ అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేస్తున్న ఈ తరుణంలో రానున్న రోజుల్లో కార్మికులందరూ ఏకమై బిజెపికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనాడు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ఇసుక కొత్త పాలసీ తెచ్చి కార్మికులను ఆదుకుంటామని సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ ఫలాలు అందిస్తామని అధికారంలో వచ్చిన ప్రభుత్వం ఇసుక కొత్త పాలసీలో ఇప్పటికీ రేట్లు దిగిరాక గృహ యజమానులు ఇసుక కొనలేక పనులు నిలిపివేయడం వలన కార్మికులకు పనులు లేక అల్లాడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరైన నిర్ణయం తీసుకొని ప్రకృతి లో సహజంగా వస్తున్న ఇసుకను అప్లై చేసుకున్న 24 గంటలలో ప్రభుత్వం ద్వారా గృహ యజమానులకు అందే విధమైన చట్టాన్ని తీసుకువచ్చి రాష్ట్ర సరిహద్దులు భద్రత పెంచి ఇతర రాష్ట్రాలకు ఇసుక లారీలు వెళ్లకుండా కట్టడి చేసే పద్ధతిని తీసుకు వచ్చి సంక్షేమ బోర్డును ప్రారంభించాలని డిమాండ్ చేశారు . రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ మిక్కిలి జాన్ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రామారావు, శ్రీనివాసరావు, సుభాని, గౌస్, తిరుపతయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## 03 అర్ పి ఎల్ న్యూస్ ఫైల్

## వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పోలంబడి



రేపల్లె / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకే పొలంబడి కార్యక్రమం జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి విజయ బాబు అన్నారు మంగళవారం మండలంలోని కైతేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పంటలు పండిస్తే వ్యవసాయం లావసాటిగా ఉంటుందని తెలియజేశారు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు పంటలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ఏ విధంగా వాడుకోవాలి చీడపీడలు వచ్చినప్పుడు ఎలా మందులను పిచికారి చేసుకోవాలి తెలియజేయడం జరుగుతుందన్నారు రైతులకు అవసరమైన సలహాలు సూచనలు వ్యవసాయ సాధికా అధికారులు అందించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అజయ్ గోపి లక్ష్మణ్ రైతులు పాల్గొన్నారు

## సేవ గుణం చాటుకున్న మంత్రి అవినాష్...





రామగుండం:/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 29. పాలకుర్తి మండలం ఈసలతక్కాళ్లపల్లి గ్రామనికి చెందిన మంత్రి అవినాష్, వారి తాత కి.శే. మంత్రి లక్ష్మి రాజాం, 3 వ తృతీయ వార్ధంతి సందర్భంగా , ఈసల తక్కాళ్లపల్లి గ్రామా పేద ప్రజలకు ఒక 30 కుటుంబాలకు 10 కిలో చొప్పున, 300 కేజీ బియ్యం ఉచిత పంపిణీ చేయడం జరిగినది.వారి ఇంటి పేరు ఐనటువంటి మంత్రి పేరు మీద వారి కుంటుంబ సభ్యుల తో, గ్రామా ప్రజల ముందు "మంత్రి ఫౌండేషన్"స్థాపించడం జరిగినది. అవినాష్ మాట్లాడుతూ.. ఈ ఒక ఫౌండేషన్ గ్రామం లో ఉన్న పేద ప్రజలకోసం, రైతులకోసం, గ్రామ అభిరుద్ధి కోసం అని చెప్పారు. మంత్రి అవినాష్ ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మంత్రి అవినాష్ తో పాటు మాజీ ఉప్పాసర్పంచ్, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ యువకులు, కుల సంగాల ప్రెసిడెంట్స్, వైస్ ప్రెసిడెంట్ లు, గ్రామ సీనియర్ సిటిజెన్స్, సీనియర్ నాయకలు, వృద్దులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో గ్రామాల విలీనం విరుద్ధం: తెదేపా



పొన్నూరు / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్) :పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో పొన్నూరు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు గారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గారి మూలాన పొన్నూరు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది అనుటలో అతిశయోక్తి లేదు. పొన్నూరు పట్టణంలో ఐదు పంచాయతీ గ్రామాలను కలపటం మూలాన ఆయా గ్రామాలను స్పెషల్ ఆఫీసర్ పాలనలో మున్సిపాలిటీలో విలీనము చేయడం చట్ట విరుద్ధము. కావున ఆ గ్రామాల ప్రజలు మున్సిపాలిటీలో చేర్చడం వలన పన్నుల భారము, ఇల్లు కట్టుకోవాలన్న ప్లానులలో తలనొప్పి ఉంటుందని వారు కోర్టును ఆశ్రయించడం వలన మున్సిపల్ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు ఆగిపోవడం జరిగింది. అందువలన కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చు నిధులు ఆ గ్రామాలకు ఆగిపోయినవి. అలాగే పొన్నూరు మున్సిపాలిటీకి రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు 4 కోట్ల రూపాయలు ఆగిపోయినవి. కేవలం రాజకీయ లబ్ధి కోసమే కిలారి వెంకట రోశయ్య చేసిన రోత పని వలన పొన్నూరు మున్సిపాలిటీ నిధులు నష్టపోవడం జరిగింది. అంతేకాకుండా 13 మరియు 31వార్డులలో ఒక్కొక్క హెల్త్ సెంటర్కు ఒక కోటి రూపాయల చొప్పున వెచ్చించి అందులో లక్షలాది రూపాయలను మామూళ్ల రూపంలో కాంట్రాక్టర్ల దగ్గర నుండి దండుకున్నారు. అవి ఎటువంటి వైద్య సేవలకు పనికి రాకుండా నాసిరకము పరికరాలతో ఆ సెంటర్లను ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. అంతేకాకుండా ప్రతి ఉద్యోగానికి ఒక రేటు నిర్ణయించి అధికారుల దగ్గర లక్షల రూపాయలు దండుకున్నారు. చేసిన సిమెంటు రోడ్లు, కాలువలు నాశిరకంగా నిర్మించడం వలన అవి పాడైపోవడం, కూలిపోవడం జరిగింది. చేబ్రోలు మండలంలో గ్రావెల్ మాఫియా కు తెరలేపి కోట్లాది రూపాయలు దండుకున్నారు. ఈ విధంగా పొన్నూరు నియోజకవర్గాన్ని దోపిడీకి నిలయంగా మార్చుకుని కిలారి వెంకట రోశయ్య అవినీతికి సహకరించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపించవలసిందిగా విజిలెన్స్ అధికారులను కోరడం జరుగుతుంది. ఈ సమావేశంలో ఆకుల సాంబశివరావు, అలపర్తి చంద్రమోహన్, టి.లక్ష్మీనారాయణ చౌదరి, తోట ప్రసాద్, జువ్విగుంట లత శ్రీ, ఎద్దు సోంబాబు, పిన్నమనేని కోటేశ్వరరావు, ఎండి గౌస్, షేక్ బాజీ సాహెబ్, అనిశెట్టి వీరబాబు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓటర్ ముసాయిదా జాబితా విడుదల..



పొన్నూరు / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల జాబితాను మంగళవారం తహసిల్దార్ ఎండి. జియావుల్ హక్ కార్యాలయంలో విడుదల చేశారు. పొన్నూరు పట్టణం, రూరల్ ,చేబ్రోలు, పెదకాకాని మండలాలకు సంబంధించిన ఓటర్ల జాబితా విడుదల చేశారు. నియోజకవర్గంలో 2, 27.382 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో పురుషులు 1,09.39, స్రీలు 1,18,232 మంది కాగా 11 మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు. ముసాయిదా జాబితా లో అభ్యంతరాలు సందేహాలు ఉంటే మరలా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.

## 04 అర్ పి ఎల్ న్యూస్ ఫైల్

## హెూలీయ దాసరి కులం వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు



రేపల్లె / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రెవెన్యూ డివిజన్ అధికారి రేపల్లె వారు నగరం మండలం సజావారిపాలెం గ్రామంలోని హెూలీయ దాసరి కులమునకు సంబంధించి నటువంటి అర్జీ దారులకు అవకాశం లేకపోవడంతో ఎంతోకాలంగా వారికి కుల ధ్రువీకరణ పత్రాలు లేని కారణంగా ప్రభుత్వ పథకాలు కు అర్హత లేకపోవడంతో వారు ఆర్డీవో కార్యాలయంలో దాఖలు చేసుకున్న కారణంగా వారి యొక్క అభ్యర్థన మేరకు వారి యొక్క అర్జీలను పరిశీలించి వారికి హెూలియా దాసరి కుల ధ్రువీకరణ పత్రాలు )మంజూరు చేసి ఈరోజు కార్యాలయంలో వారికి అందించి ఉన్నారు, మొత్తము 12 కుటుంబాలకు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డులు లేని వారు నియోజకవర్గంలో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిపై విచారణ అధికారులు చేస్తున్నారని తెలియజేశారు విచారణ అనంతరం అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డులు ఉన్నతాధికారుల సూచనల మేరకు మంజూరు చేయడం జరుగుతుందని ఆర్డీవో తెలియజేశారు04 ఆర్ పి ఎల్ ఫోటో రైట్ అప్ కులధ్రువీకరణ పత్రలు అందిస్తున్న అర్ డి ఓ

## కార్యకర్తలకు అండగా తెలుగుదేశం పార్టీ



మొగల్తూరు,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు తెలిపారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మొగల్తూరు లాకు వద్ద బస్వాని ఏడుకొండలు ఆద్వర్యంలో మంగళవారం నిర్వహించిన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లబిస్తోందని ప్రతీ కార్యకర్త భద్రత, సంక్షేమం కల్పించే ఏకైక పార్టీ టీడీపీనే అన్నారు. ముఖ్యమంత్రి చం ద్రబాబు నాయుడు తెలుగుదేశం కార్యకర్తలకు సభ్యత్వం తీసుకునే వారికి ప్రమాద భీమా, ఆరోగ్య భీమా, కార్యకర్తల పిల్లల చదువులకు ఉపకార వేతనాలు, కుటుంబ సభ్యులకు ఉపాధికి సహకారం, కుటుంబం లోని యువతకు పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ, మరియు ఉపాధి కల్పిస్తున్నార న్నారు. మొగల్తూరులో నిర్వహించిన సభ్యత్వ నమోదులో పెద్ద ఎత్తున గ్రామస్తులు మహిళలు వచ్చి సుమారు 100 మందిపార్టీ సభ్యత్వాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరపురుగు తాతాజీ, కొండేటి శ్రీను, కర్రి వీరాస్వామి, కూనపరెడ్డి గోవిందరాజు, బందన నాగర్జున, డిఎస్, పెదసింగ్ భాస్కరరావు, వి నుకొండ కాశీ, పులపర్తి నానాజీ, వాటాల వీరాస్వామి, లక్ష్మణస్వామి, వెలిది పుల్లారావు, లక్కు శేషు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మక్తల్ ఎమ్మెల్యే



అమరచింత వనపర్తి జిల్లా / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):మక్తల్ నియోజకవర్గం కేంద్రంలో నూతనంగా ఏర్పడుతున్న కోర్టుకు ఫైనాన్స్ క్లియరెన్స్ అనుమతులుమొన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్యేకంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి గారితో చర్చలు జరిపిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఈ సందర్భంలో త్వరలో మక్తల్ లో150 పడకల ఆసుపత్రి, సమీకృత గురుకుల పాఠశాలలు, డిగ్రీ కళాశాల, మక్తల్ టు నారాయణపేట రోడ్డు విస్తరణ తదితర అంశాల మీద ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలోనే వీటి పనులకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించాలని ఎమ్మెల్యే గారు కోరడం జరిగింది, మక్తల్ లో కోర్టుకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇచ్చిన లా సెక్రటరీ ఆర్ తిరుపతి కి ఎమ్మెల్యే తో సహా అడ్వకేట్ లందరూ కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు,

## జనం రిపోర్టర్ కథనానికి స్పందన..



పొన్నూర/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని 26వ వార్డుకు ఇటికింపాడు వెళ్లి ప్రధాన రహదారిపై కల్వర్టు మరమ్మత్తులు చేసి నెలరోజులు కావస్తున్న మున్సిపల్ అధికారులు వ్యర్థాలను తొలగించకపోవడంతో జనం రిపోర్టర్ ""సార్ ఇక తొలగించండి""అనే కథనం ఈనెల 22న జనం రిపోర్టర్ దినపత్రికలో ప్రచురించింది. కథనానికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మంగళవారం మున్సిపల్ సిబ్బందినీ రోడ్డుపై వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై వ్యర్థాలను తొలగించారు. వార్డు ప్రజలతో పాటు ప్రజలు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్త ప్రచురించినందుకు "జనం రిపోర్టర్" యాజమాన్యాన్ని అభినందించారు.,

## బీసీ కుల గణన చేయాలి



మొగల్తూరు/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):బీసీ కులాల్లో అన్ని కులాలుకు సంబంధించిన కుల గణన జరగాలని బీసీ ప్రజా సంక్షేమ సంఘ జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు కోరారు. మంగళవారం మొగల్తూరులో నిర్వహించిన బీసీ ప్రజా సంక్షేమ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీహర్ రాష్ట్రం వలే అన్ని రాష్ట్రా ల్లోనూ బీసీల్లో కులాల వారిగా కుల గణన జరపాలన్నారు. తెలంగాణా ప్రభుత్వం అక్కడ హైకోర్టు ఆదేశాలతో మూడు నెలల్లో బీసీల్లోని కుల గణన చేపట్టిందని ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం తీసుకువస్తానన్న హమీతో పాటు ఎస్సీ, బీసీలకు 50సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందిస్తా మన్న హమీని అమలు చేయాలని ఇందుకు బీసీ కులాల ప్రజాప్రతినిధులంతా సహకరించాలని కోరారు. ఈసమావేశంలో బీసీ సంఘ నాయకులు కుక్కల సత్యనారాయణ, మల్లాడి వెంకటేశ్వరరావు, కర్రి వీరా స్వామి, వనం రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో ని పలు వార్డుల్లో మంగళవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబుతో కలిసి పర్యటించారు. ఆయా వార్డుల్లో పారిశుద్ధ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. కొన్ని వార్డుల్లో చెత్త వ్యర్థాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. 29వ వార్డులో త్రాగునీరు శాంపిల్స్ను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. పలు వార్డుల్లో ప్రజలు ఆయన దృష్టికి సమస్యలు తీసుకురాగా పట్టణ ప్రజలకు త్రాగునీరు ,పారిశు ధ్యం, మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ సిబ్బంది ,అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వికారాబాద్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):మంగళవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై తగు సూచనలను, మార్గదర్శకాలను నిర్దేశించారు. అదేవిధంగా వానాకాలం వరి ధాన్యం సేకరణకు సంబంధించిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, అనసూయ సీతక్క



లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని తమ అభిప్రాయాలను, సూచనలను చేశారు.ఈ సందర్భంగా నారాయణపేట కలెక్టరేట్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండేలా మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో సర్వే చేపట్టేందుకు వీలుగా 2045 మంది ఏనుమరేటర్లు, 205 మంది సూపర్వైజర్లు అవసరం ఉండగా అదనంగా పది శాతం సిబ్బందిని సమకూర్చుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో విధులు నిర్వహించిన ఆపరేటర్ల సేవలను తీసుకుంటామని ఆమె వివరించారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, సిపిఓ అశోక్ లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం
## ఘనంగా శ్రీనివాస్ సార్ ను సన్మానించిన విద్యార్థులు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్, / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):1993 - 94 ఎస్ ఎస్ ఎస్సి బ్యాచ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బౌరంపేట్ కుత్బుల్లాపూర్ మండలం విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం మేడ్చల్ కిష్టాపూర్ నందుగల గంగా ఫామ్ హౌస్ లో ఘనంగా జరిగినది 30 సంవత్సరాల తర్వాత విద్యార్థుల అభిమానము పూలవర్షముతో ఆహ్వానించిన తీరుతూ ఉపాధ్యాయుల ఆయుష్షు వందకు ఐదు సంవత్సరాలు పెరిగి 105 సంవత్సరాల కు చేరింది ఏమో అనిపించింది వారి అభిమానం అమోఘం మనము అనుకుంటాము కానీ విద్యార్థుల మనసులో ఎప్పటికీ ఉపాధ్యాయుల స్థానము పదిలమే

# అదృశ్యమైన వ్యక్తి కోసం తల్లిదండ్రులు.. భార్య పిల్లలు ఎదురుచూపు...!!

ఐదు రోజులుగా లభించని వ్యక్తి ఆచూకీ...!!

ఎక్కడైనా కనిపిస్తే 9908282215 ఈ నెంబర్ కి సమాచారం ఇవ్వండి...!!

కన్నీరుమున్నీరవుతున్న రాణాప్రతాప్ కుటుంబ సభ్యులు...!!



వికారాబాద్ జిల్లా ప్రతినిది/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):కనబడకుండా పోయిన వ్యక్తి కోసం తల్లిదండ్రులు,భార్య పిల్లలు ఎదురుచూస్తున్నారు.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం అక్నాపూర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు పెద్దగోళ్ళ లలిత, పెద్దగోళ్ళ శేఖర్,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం మా కుమారుడు పెద్దగోళ్ల రాణాప్రతాప్(28) ఈనెల 25వ తేదీన పూడూర్ మండలం చిలాపూర్ లోని పెద్దగొల్ల శ్రీకాంత్ కూతురి శుభకార్యానికి వెళ్ళాము.అదే రోజు సాయంత్రం బయటికి వెళ్లే వస్తానన్న మా కొడుకు ప్రతాప్ ఎంతసేపటికి తిరిగి రాలేదు,మా కుమారుడు ఇంటి నుంచి వెళ్లి ఐదు రోజులు గడుస్తుందని అన్నారు.కనబడకుండా పోయిన కొడుకు కోసం పూడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశామని చెప్పారు.ఐదు రోజుల నుండి అ వ్యక్తి ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.తమ కొడుకు ఇంటికి తిరిగి ఎప్పుడు వస్తానని తల్లిదండ్రులు, భార్యాపిల్లలు ఎదురుచూస్తున్నారు.తమ కుమారుడు రాణాప్రతాప్ ఎక్కడ కనపడినా 9908282215 ఈ నెంబర్ కి కాల్ చేసి తెలుపగలరని కుటుంబ సభ్యులు తెలిపారు.

# పాడు పనికి పండిన పాపం..!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి పెద్దముల్ / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): పెద్దేముల్ మండలం కేంద్రంలో కళాశాలలో పాఠాలు చెప్పాల్సిన ఓ అధ్యాపకుడు కాలేజీ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటనపై రాజకీయ, యువజన సంఘాల నాయకులు దర్నా నిర్వహించారు. అద్యాపకుని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దర్నా ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు రంగప్రవేశం చేసి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఈసంఘటన సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.పెద్దేముల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హింది లెక్చరర్గా పనిచేస్తున్న జమీల్ అనే అద్యాపకుడు గత రెండు రోజుల క్రితం కాలేజీలో చదువున్న విద్యార్థిని పట్ల



అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపణలు వచ్చాయి. దీంతో విద్యార్థిని కాలేజీకి రావడం లేదని ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఇంటర్ బోర్డు జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్, ప్రిన్సిపల్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొమ్ము రజితలు వేరు వేరుగా కళాశాలను సందర్శించారు. అదే సమయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్, నాయకులు సందీప్, ఏబీవీపీ నాయకులు నర్సింలు తదితరులు కాలేజీలో దర్నా నిర్వహించారు.అసభ్యంగా ప్రవర్తించిన హింది లెక్చరర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నినాదాలతో పాటు అధికారులతో వాగ్వివాదం వల్ల పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ గిరి సిబ్బందితో కలిసి కాలేజీకి చేరుకున్నారు. ఉద్రిక్తతల మద్య నిందితుడైన అద్యాపకుని అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్‌కు తరలించారు. బాధిత విద్యార్థిని ఫిర్యాదు మేరకు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు అద్యాపకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతామని ఎస్ఐ గిరి వెల్లడించారు. మరోవైపు విద్యార్థినికి న్యాయం జరిగేలా చూడాలని నాయకులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు.

# జిప్సమును వాడి చౌడు భూముల బాగుచేసుకోవాలి -డి ఆర్ సి ఏడిఏ సునీత



(కాకుమాను / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): జిప్సమును వాడి చౌడు భూముల బాగుచేసుకోవాలని డి ఆర్ సి ఏడిఏ సునీత అన్నారు.మండలంలోని గార్లపాడు పెద్దివారిపాలెం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ సి ఏ డి ఏ సునీత మాట్లాడుతూ జిప్సం యొక్క ఉపయోగాలు మరియు ఆ జిప్సమును వాడి చౌడు భూముల బాగుచేసుకోవటం గురించి తెలియజేశారు. జీవ శిలీంద్ర నాశిని సూడో మోనాస్, ట్రైకోడెర్మా విరిడి వాడకం గురంచి రైతులకు తెలియ చేశారు.పొన్నూరు ఏ డి ఏ రామకోటేశ్వరి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం వారు సబ్సిడీపై అందించే తైవాన్ స్ప్రేయర్లు టార్పాలిన్ పట్టలు గురించి మరియు అన్నదాత సుఖీభవ పథకం గురించి పరిశీలనలో ఉన్నవి త్వరలో విధివిధానాలు గురించి తెలియజేస్తామని రైతులకు చెప్పారు .మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మాట్లాడుతూ శనగ విత్తనాలు జేజి 11 మరియు క్యాక్ 2 రకాలు ఏపీ సీడ్స్ వారి ద్వారా సబ్సిడీపై వచ్చే అవకాశం ఉందని కావలసిన రైతులు ఎంత అవసరం అవుతాయో తెలియచేయాలని రైతులకు తెలియ చేసారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లామ్ నుంచి విచ్చేసిన శాస్త్రవేత్త కామాక్షి మాట్లాడుతూ నంద్యాల పరిశోధనా స్థానం వారు విడుదల చేసిన 776 రకం జేజి 11 రకం కన్నా ఎక్కువ ఎత్తు పెరుగుతుందని తద్వారా మిషన్ ద్వారా కోత కోయటానికి అనువుగా ఉంటుందని రైతులు ఈ రకం వేసుకోవాల్సిందిగా రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శుభనారాయణ పంచాయతీ సెక్రటరీలు శ్రీనివాసరావు , రాజ్యలక్ష్మి వీహెచ్ఏ గోపి యాదవ్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గురు సాంగత్యంతోనే మంచి ప్రవర్తన, సరైన నడవడిక సమకూరుతాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):కుత్లాపూర్ నియోజకవర్గం ఈరోజు కొంపల్లి మున్సిపాలిటీ ఎన్సీఎల్ నార్త్ కాలనీలో రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగద్గురు “శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి గురుపాదుక పూజ” కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గురుపాదుక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మంచి గురువు సాంగత్యంతో సరైన నడవడిక, మంచి ప్రవర్తన అలవరుతుందన్నారు. జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి పాదుకల పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శిరీష ప్రవీణ్ రావు, సన్న రవి, నాయకులు నరేందర్ రెడ్డి, వేణు, రాము, జగన్మోహన్ రెడ్డి, రాంరెడ్డి, సంతోష్ రావు, చంద్రశేఖర్, చందర్ రాజు, సోమ శేఖర్, వేణు గౌడ్, శశిధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలి..!! టీఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టి ఎస్ సి పి ఎస్ ఇ యు రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ హాల్ లో టి ఎస్ సి పి ఎస్ ఇ యు ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ, ప్రభుత్వ మ్యానిఫెస్టోలో ఉద్యోగులకు ఇస్తామన్నా పాత పెన్షన్ విధానంను వెంటనే అమలు జరిగేలా చూడాలన్నారు. గత రెండు దశాబ్దాలుగా సామాజిక - భద్రత లోపిస్తున్న సీపీఎస్ ను రద్దు చేయాలన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధికంగా భారంగా మారనున్న కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం విధానం పట్ల తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, చత్తీస్ ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారని, మన రాష్ట్రంలో కూడా పునరుద్ధరించాలని కోరారు.విస్తృత స్థాయి సమావేశంలో భాగంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, రాష్ట్ర సెల్ కన్వీనర్ వెంకటేష్, రాష్ట్ర సాహిత్య సభ్యులు మురహరి, అన్ని మండలాల ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దీపావళి మందు గుండు సామాగ్రి దుకాణాల ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అమ్మకాలు జరపాలి



బాపట్ల / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): బాపట్ల పురపాలక సంఘం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణములో ఏర్పాటుచేసిన దీపావళి మందు గుండు సామాగ్రి దుకాణాల లాటరీ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి దగ్గరుండి పర్యవేక్షించారు.పారదర్శకంగా లాటరీ ప్రక్రియ ద్వారా యజమానుదారులకు దుకాణాలను కేటాయించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి అమ్మకాలు జరపాలని దుకాణ యజమానులకు ఆయన సూచించారు.అనంతరం పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ ని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం నందు తహసీల్దార్ సలీమా,స్టేషన్ హౌస్ ఆఫీసర్ అహమ్మద్ జానీ,ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ పాలనే వెలుగొండకు శాపంగా మారింది

టిడిపి పాలనలో 1373 కోట్లు ఖర్చు చేయగా

వైసీపీ కేవలం 170కోట్లు మాత్రమే ఖర్చు చేసింది


ప్రాజెక్టు పూర్తి కాకుండనే జాతికి అంకితమివ్వడం మోసం కాదా

వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసితీరతాం

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు



(ప్రకాశం / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):జగన్ మోహన్ రెడ్డి నిరంకుశపాలనే వెలుగొండ ప్రాజెక్టు కు శాపంగా మారిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు జగన్ మోహన్ రెడ్డి పాలనపై నిప్పులు చెరిగారు. మంగళవారం ఆయన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పనులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల విరాంజనేయ స్వామి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండనే పూర్తిఅయ్యినట్లు అర్భాటప్రచారంచేసుకొని ప్రాజెక్టు ను జాతికి అంకితమివ్వడం జగన్ మోహన్ రెడ్డి వివేకానికి నిదర్శనమన్నారు.2014-19 లో టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు 1373 కోట్లు



కేటాయించి 1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చు చేస్తే 2019-2024 జగన్ పాలనలో 3518 కోట్ల బడ్జెట్ కేటాయించి, కేవలం 170 కోట్లు 0.04 శాతంమాత్రమే ఖర్చుపెట్టారని దుయ్యబట్టారు.టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా , ఒక రూపాయి కూడా ఇవ్వకుండ వారిని మోసం చేశారని విమర్శించారు.రెండో టన్నెల్ లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు. ఈ మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యంకాదన్నారు. రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ దగ్గర మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడైపోయి ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారని ప్రశ్నించారు.రెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్థితి ఉంది. 53 టిఎంసిల సామర్థ్యం ఉన్న నల్లమలసాగర్ లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉందన్నారు.2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమిలిచ్చిన రైతులకు సైతం నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డకుని పూర్తి కాకుండానే , 10 క్యూసెక్కులు కూడా రాని వెలిగొండ ప్రారంభోత్సవం అంటూ మోసం చేశారని పేర్కొన్నారు.గత ప్రభుత్వం ఒక్కరంటే ఒక్కరికైనా నిర్వాచితులకు పునరావాసం చేశామని చెప్పే ధైర్యం ఉందా అని వైసీపీ ప్రభుత్వాన్ని సవాల్ విచిరారు.ఏది ఏమైనా రెండు దశల్లో వెలిగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని మంత్రి తెలిపారు.జగన్ తన విష పత్రిక సాక్షికి మాత్రం యాడ్స్ రూపంలో 300 కోట్లు ఇచ్చుకున్నారు. సాక్షికి ఇచ్చిన ప్రాధాన్యత వెలిగొండ ప్రాజెక్టుకు ఇవ్వలేదని విమర్శలు గుప్పించారు.ప్రాజెక్టు పరిశీలనలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కార్పొరేషన్ చైర్మన్ లు, కలెక్టర్ తమిమ్ అన్సరీయా,పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ, నియోజకవర్గం ఇంచార్జిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు



/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారైన రాహుల్ దేవ్ శర్మ,వారి ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసులు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీరు ఇచ్చిన ఆదేశాల మేరకు బాపట్ల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక ప్రైవేటు మద్యం షాపుల లైసెన్సీలతో బాపట్ల, ఎక్సైజ్ స్టేషన్ నందు సమావేశం నిర్వహించారు. అనధికార మద్యం విక్రయాలు జరపరాదు. ఎక్కడ మద్యం బెల్ట్ దుకాణాలు నడపరాదు. ఎవరైనా ప్రైవేట్ మద్యం దుకాణదారుడు బెల్ట్ షాపులను నడిపినచో వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారిని అరెస్టు చేసి షాపు లైసెన్సును రద్దు చేయడం జరుగుతుంది.లిప్రైవేటు మద్యం షాపు నిర్వాహకులు బాటిల్ పై ముద్రించిన ప్రభుత్వం నిర్ణయించినగరిష్ట చిల్లర ధరకే మద్యాన్ని విక్రయించాలి. లేనిచో కేసులు నమోదు చేసి మద్యం షాపు లైసెన్స్ రద్దు చేయబడుతుంది.ప్రభుత్వానికి సుంకం చెల్లించని అనధికార మద్యం మరియు నాటు సారాయి లను పూర్తిగా నిర్మూలించాలి. సమాచారం తెలిసినవారు బాపట్ల, ఎక్సైజ్ స్టేషన్ నందు తెలియచేయగలరు. హ్యాబిచ్యువల్ మద్యం అమ్మకం దారుల పై బైండోవర్ కేసులు నమోదు చేస్తాం.బైండోవర్ కేసు నమోదు అయిన తరువాత కూడా మరలా నేరం చేసి పట్టుబడినచో వారి వద్ద నుండి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు విధించే అపరాధ రుసుమును ప్రభుత్వానికి చెల్లించవలెను. అప్పటికి నేరస్తుడు తన ప్రవర్తనను మార్చుకోని పక్షంలో చట్ట ప్రకారం వారిపై %ూణ% యాక్ట్ ను ప్రయోగించడం జరుగుతుంది. ఈ సమావేశము నందు బాపట్ల, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ డి.ప్రభుదాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాగింగ్, గొడవలకు పాల్పడడం అనేది చట్టరిత్యా నేరం....

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి,

అనవసరం గా భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు....

ఉత్తమ డాక్టర్లు గా ఎదిగి జిల్లా మెడికల్ కళాశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలి....

మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్....





రామగుండం:/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 29. రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాలలోని మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా ఆర్ ప్రకాష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మెడికల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ర్యాగింగ్, గొడవలకు పాల్పడడం అనేది చట్టరిత్యా నేరం, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ, దాడులు చేస్తూ ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే అన్నారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే, మత్తులో జీవితాలు చిత్తు అవుతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు మొదటగా చదువు పై దృష్టి సారించాలని, అనవసర సరదాలకు పోయి, కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాల జోలికి వెళ్ళి చట్టం ముందు నేరస్థులుగా నిలుబడవద్దన్నారు. విద్యార్థులు నూతన చట్టాల గురించి అవగాహన కలిగి, చట్టాలకు లోబడి ఉండాలని మెడికోలకు సూచించారు. మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయాల్ 100 కు, స్థానిక పోలీస్ వారికీ పిర్యాదు చేయాలని, వెంటనే స్పందిస్తామని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ ఐ లు సనత్, ప్రవీణ్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీని, కోచ్ రాంరెడ్డిని అభినందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు



భద్రాచలం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని కోచ్ జివి రామిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి అభినందించడం జరిగింది. మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ , భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి వీళ్ళందరూ కూడా మోడెం వంశీని కోచ్ రాంరెడ్డిని దగ్గరుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కల్పించడం జరిగింది ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత వాసి అయిన వంశీ ఇండియాకు బంగారు పతకాలు తీసుకువచ్చినందుకు వంశీని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, స్పోర్ట్స్ చైర్మన్ రెడ్డి, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్, భీమవరపు వెంకటరెడ్డి, నవాబు, జివి రామిరెడ్డి, మహంతి వెంకట కృష్ణాజి. భాస్కర్ క్రీడాకారుడు వంశి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థునులకు చదువే ఒక ఆయుధం కనిగిరి 29 సిఐ ఖాజావలి ఎస్ ఐ శ్రీరామ్



(కనిగిరి/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):విద్యార్థునులుకు చదువే వారికీ ఒక ఆయుధంలాంటి దని కనిగిరి సిఐ షేక్. ఖాజావలి అన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా మంగళవారం ఆయన ఆధ్వర్యంలో స్థానిక ఎంఎస్ఎం కళాశాల విద్యార్థునులకు ప్రస్తుతం సమాజంలో జరుగున్న ఇవిటిజింగ్, సైబర్ నేరాలు, రోడ్డుప్రమాదాలపై అవగాహనకలిపించారు.చదువు లోకజ్ఞానాన్ని పెంచడమే కాకుండ ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ టి. శ్రీరామ్ తోపాటు పోలీస్ సిబ్బందితోపాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# కార్తీక మాసం పుణ్యస్నానాలు

వచ్చే భక్తుల ఇబ్బందులు లేకుండా పనులు

మురుగనీటి శుద్ధి కర్మాగారమునకు అనువైన స్థల సేకరణ పరిశీలన

రైతుబజార్ ను పరిశీలించారు



బాపట్ల / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని సూర్యలంక రోడ్డు ను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు. కార్తీక మాసం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తుల వాహనముల రాక పోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మార్జిన్ చదును చేయు పనులను సిబ్బందితో కలిసి పరిశీలించారు. కార్తీక మాసం అన్ని రోజులు ప్రధాన రోడ్ల నందు ఎక్కడ కూడాను పారిశుద్ధ్య విషయంలో అలసత్వం వహించకూడదని సిబ్బందికి సూచించారు.రైతు బజార్ ను పరిశీలించి కొనుగోలుదారులతో మాట్లాడారు, కొనుగోలుదారులు కమిషనర్ తో మాట్లాడుతూ గడిచిన రోజులలో వ్యాపారస్తులు మరియు రైతులు రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేయడం వల్ల రాకపోకలకు ఇబ్బంది పడే వారమని వారు కమిషనర్ కి తెలిపారు, శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ వారి చొరవతో ఇంత కాలానికి రైతు బజార్ ను అందుబాటులోకి తీసుకొని రావడం వలన అన్ని కూరగాయలను ఒకే దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని వారు శాసన సభ్యుల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శాసనసభ్యుల వారి ఆదేశాల ప్రకారం మురుగనీటి శుద్ధి కర్మాగారమునకు అనువైన స్థల సేకరణ నిమిత్తం మత్స్యపురి కాలనీ ని సందర్శించారు,గ్రామస్తులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జమ్ములపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు,మురుగు నీటి శుద్దీకరణ కర్మాగార నిర్మాణ పనుల సంస్థ ప్రతినిధులతో పనుల ప్రారంభం మరియు ఇతర అంశాల గురించి వారితో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు . వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు డి.శ్రీనివాసరావు, శ్రీమతి.సి.హెచ్ కరుణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, షేక్.ఇమామ్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

# 05 ఆర్ పి ఎల్ న్యూస్ ఫైల్ ఎమ్మార్పీ ధరలకు మద్యం విక్రయించాలి



రేపల్లె / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):ప్రభుత్వం నుండి మద్యం దుకాణాలకు లైసెన్సు పొందిన వ్యాపారులు మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్రయం చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ స్పష్టం చేశారు మంగళవారం స్థానిక ప్రొహిబిషన్ శాఖ కార్యాలయంలో మద్యం వ్యాపారులకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వ్యాపారులు మద్యం బాటిళ్లు మీద ఉన్న రేటుకు మించి ఒక్క రూపాయి కూడా అదనంగా తీసుకోవడానికి వీలు లేదన్నారు గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడ బెల్ట్ షాపులు నిర్వహించరాదన్నారు బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు ఎంఆర్పి రేటు కన్నా అధికంగా మద్యం విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే 5 లక్షల రూపాయలు పెనాల్టీ విధించబడుతునదనారు. అలాగే బెల్టు షాపులు నిర్వహించిన ఐదు లక్షల పెనాల్టీ విధించడం జరుగుతుందని రెండవసారి పట్టుబడితే లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలియజేశారు ఎవరికైనా మూడు బాటిల్ మినహా ఎక్కువ మద్యం పార్టీలను విక్రయించరాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిబ్బంది మద్యం వ్యాపారులు పాల్గొన్నారు

# ఘనంగా అన్న సమారాధన

మొగల్తూరు / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): దేవి శరన్నవరాత్రులు ముగింపు సందర్భంగా మొగల్తూరు కెనాన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్న సమారాధన మంగళవారం రాత్రి నిర్వహించారు వేలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గ్రామాలకు బిటి రోడ్డు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నాగరాజు గౌడ్



అమరచింత వనపర్తి జిల్లా / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ధర్మపురం, నందిమల్ల గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి రుణపడి ఉంటామని టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ సెల్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ధర్మపురం, నందిమల్ల గ్రామాలకు బీటీడీ రోడ్డు లేక ప్రయాణికులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు విద్యార్థులు, రైతులు మండల కేంద్రానికి రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసిందని నాగరాజు గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి అరుణ్ కుమార్ తో కలిసి నందిమల్ల గ్రామ రోడ్డును పరిశీలించారు. అమరచింత మండలం లోని నందిమల్ల గ్రామానికి బీటీ రోడ్డు చంద్రఘడ్ స్టేజు నుండి నందిమల్ల గ్రామం వరకు "కోటి నలబై లక్షలు" రూపాయలు ధర్మపురం గ్రామము నుండి అమరచింత ప్రధాన బీటీ రోడ్డు వరకు రెండు కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు నందిమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజల తో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# అనారోగ్యంతో హాస్పిటల్ లో మరణించిన వ్యక్తి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం

-పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.




జూలపల్లి,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనవేణి రాజు అనారోగ్య కారణాల చేత హాస్పిటల్ లో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ కరీంనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ పై అత్యాచారం చేసి చంపిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి...!

అభయ కు పూర్తి స్థాయిలో న్యాయం జరగాలి.....

ఐ కృష్ణ. ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు.....




రామగుండం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 29. కలకత్తాలో అర్ జీ కర్ హాస్పిటల్ జూనియర్ డాక్టర్ అభయ పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఐఎఫ్టీయు జాతీయ కమిటీ ఈనెల 29,30 తేదీలలో నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది.ఈ పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా 8వ. కాలనీలో ఐఎఫ్టీయు, పీ ఓ డబ్ల్యు పెద్దపెల్లి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 100 మందితో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ మాట్లాడుతూ.. స్వతంత్ర భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యల కోసం నగరాల కు వెళ్లి చదివే పరిస్థితి లేకుండా భయానిక వాతావరణన్ని దుర్మార్గులు సృష్టిస్తున్నారని ఆయన అన్నారు. మహిళలు తాము పొందిన ఉద్యోగాలను, ఉపాధిని కాపాడుకోవాలంటే వివిధ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. క్యాజువల్, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఏ కార్మికులైనా తమ ఉద్యోగాలను కాపాడుకోవడానికి మహిళలుగా పని స్థలాలలో లైంగిక హింసను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇది నర్సులు, టీచర్లు, ఐటీ నిపుణులు, సినిమా రంగంలో పనిచేస్తున్న వారు, జూనియర్ డాక్టర్లు తదితర నైపుణ్యం వృత్తిలో పనిచేస్తున్న వారందరూ ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు.జూనియర్ డాక్టర్ అభయ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కలకత్తా లాంటి పట్టణంలో ఒక ఉన్నత విద్య అభ్యసించే మహిళలకే రక్షణ లేకపోతే ఇక దేశంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాతృదేవోభవ అంటూ మాతృమూర్తి లాంటి అభయను అంతం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించి, మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.దేశంలో యువత ను తప్పుడు ఆలోచనల ప్రభావం నుండి పాలకులు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ముఖ్యమంత్రి గా మమతా బెనర్జీ ఈ విషయంలో కఠినంగా నిర్ణయం తీసుకొని, మహిళల జోలికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలక శంకర్, పి ఓ డబ్ల్యు, ఐఎఫ్టీ యు నాయకులు మేరీ, కే శారద, దుర్గం లక్ష్మి, అనసూయ, రాజమణి, పి రాములు, ఎం లింగయ్య, కే రాజేశ్వరి, ఆర్ మదనమ్మ, ఎస్ నాగరాజు, జి స్వామి, ఈ లింగయ్య, భాగ్యలక్ష్మి, సదానందం, పవన్, సంజీవ్, పద్మ, వినోద్, స్వరూప, నివాస్, రజిత, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




# అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన డి.వేణు....



రామగుండం:/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 29. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా డి.వేణు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని, అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న డి.వేణు ను పెద్దపెల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఇంటింటి సర్వే పక్కా నిర్వహణకు సన్నద్ధం కావాలి.....

ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలి.....

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం:/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 29. కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ,ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాలని, ఎన్యుమరేటర్ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్, మొదలగు సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం:/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):రామగుండం:అక్టోబర్ 29. రంగంపల్లిలో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ విద్యార్థులకు పోష్ యాక్ట్ 2013 పై అవగాహన





వేటపాలెం, / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో మంగళవారం పోష్ యాక్ట్ 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ వుమన్ ఎట్ వర్క్ ప్లేస్ యాక్ట్ 2013లో కళాశాల లలో చదివే విద్యార్థులకు అవగాహన తప్పనిసరి అన్నారు. మహిళా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ద్వారా విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంలో విద్యార్థులకు కావలసిన సదుపాయాలను కలుగజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసిసి కమిటీ ప్రిసైటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ నాగ ధనలక్ష్మి మాట్లాడుతూ సెక్సువల్ హరాస్మెంట్ ఎలా ఉంటుంది ఎలా ఫిర్యాదు చేయాలి ఫిర్యాదును ఎలా పరిష్కరిస్తామో అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంబంధిత వీడియో క్లిప్పింగ్లను చూపించి ఆక్ట్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఐసీసీ కమిటీ సభ్యులు జై కవిత, షేక్ రజియా సుల్తానా, ఎం ప్రసన్నకుమారి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# దేహమనే ప్రమిదలో దీపమై వెలుగుదాం సేవక్ సంఘ్ పద సంచలన్




రామడుగు,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):దేహమనే ప్రమిదలో దీపమై వెలుగుదాం దేశం కోసం కొంతైనా సేవ చేద్దాం అనే సంకల్పంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పద సంచలన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ జిల్లా సౌజన్యంలో ధ్వజారోహణ కార్యక్రమం చేపట్టి స్వయంసేవక్ సంఘ గురువులను స్మరించుకోవడం జరిగింది. దేశ భవిష్యత్తు ప్రమిదలై వెలిగెందుకై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చేస్తుందని దేశ ఆపదలో వెన్నంటి పోరాడటానికై సిద్ధంగా ఉంటుందని ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ ఖండ్ నాయకులు ఉద్ఘాటించారు. ప్రతి భారతీయుడు దేశం కోసం ప్రమిదలై వెలగాలని అదే దేశ మట్టి గడ్డలు అసువులు గాయాలనే తాపత్రయమే తన దేహానికి ఒక అర్థం అర్థం అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి వాడవాడల పదా సంచలన్ పాల్గొన్న స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలకు గ్రామ ప్రజలు పూలతో నీరాజనాలు పలికారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగరాజు



నార్పల,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):గూగూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులకు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగరాజు ఆర్థిక సాయం అందించారు. కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబిలిటీ కింద ఈ ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యార్థులు సింధు, రాజ సులోచన, పావనికి 5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ మేనేజర్ నాగరాజు మాట్లాడుతూ.. విద్యతోనే ఉన్నతి సాధ్యమని, చక్కగా చదువుకొని గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పక్కిరప్ప, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్మిస్ చేసిన పోలీసులను విధుల్లో చేర్చుకోండి: కూనంనేని



హైదరాబాద్, ప్రత్యేక పోలీసు కానిస్టేబుళ్లకు మట్టి పనులు చెప్పడం, అనధికారికంగా ఆర్డర్లీ సేవలకు వినియోగించడం వంటి విధానాలకు స్వస్తి పలకాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీజీఎస్పీ పోలీసులు చేస్తున్న ఆందోళనలను మానవతా ధృక్పథంతో అర్థం చేసుకొని డిస్మిస్ చేసిన 10 మందిని, సస్పెండ్ చేసిన 37 మందిని విధుల్లోకి తీసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు. సివిల్ పోలీసుల మాదిరిగానే ఒకే రాష్ట్రం ఒకే పోలీసు విధానం అమలు చేయాలన్న ప్రత్యేక పోలీసు సిబ్బంది డిమాండ్లను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను పట్టించుకోకపోవడంతోనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
బుధవారం - 30 -అక్టోబర్-2024

# మిర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్) :రామగుండం:అక్టోబర్ 29 శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు .శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బి. శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, అనుమతి లేకుండా సెలవు పై వెళ్లడం గమనించి ,పై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు.ఉన్నతాధికారులు పలుమార్లు అందించిన సూచనలు ఆదేశాలను పట్టించుకోకుండా , విధులలో చేరమని, అక్టోబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ విధులలో చేరకపోవడం కారణంగా పంచాయతీ కార్యదర్శి ని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఘనంగా శ్రీ ధన్వంతరి స్వామి జయంతోత్సవం

రాజవొమ్మంగి,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్



రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక నూకాలమ్మ గుడి దగ్గర నుండి నాయి బ్రాహ్మణ సంఘం భవనం వరకు శ్రీ ధన్వంతరి స్వామి ఫోటోతో నాయి బ్రాహ్మణులు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం నాయి బ్రాహ్మణ రాజకీయ శిక్షణ తరగతులు సంఘం భవనంలో నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో సూరిబాబు మాట్లాడుతూ జన కుల గలను చేయాలని ఎవరు ఎంతో వారికి అంత అన్ని అవకాశాలు కల్పించాలని నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన జీవోలను అమలు చేయాలని నాయి బ్రాహ్మణకార్పొరేషన్ కు 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని నాయి బ్రాహ్మణ నిర్వహించే సెలూన్స్ కు 300 యూనిట్లు విద్యుత్ ఇవ్వాలని బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ ఉద్యోగ సాంస్కృతిక సంక్షేమ సంఘం స్టేట్ కోఆర్డినేటర్ పాతూరి సత్య కృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని అన్నారు, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆత్మకూరు ప్రభాకర్ రావు గారు ఆర్థికంగా నాయి బ్రాహ్మణ అభివృద్ధి అనే అంశంపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కె త్రిమూర్తులు కే బాబురావు కాంపాటి బాబురావు కరాసు అప్పారావు శ్రీనివాస్ లోవరాజు నాగేశ్వరావు తాటితూరి అప్పారావు చిన్న చంద్రావు తేజ శ్రీను సతీష్ గంగరాజు జీవ రాంబాబు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# నాల్గోతరగతి ఉద్యోగులు సమస్యలపై రాష్ట్ర గిరిజన సంచాలకులకు వినతి




రాజవొమ్మంగి,/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్)::గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పని చేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం విజయవాడలో అదనపు సంచాలకులు బి. మల్లికార్జున్ రెడ్డి కి వినతిపత్రాన్ని గౌరవ అధ్యక్షులు ఆర్.శివకుమార్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు ఎస్.రామన్నదొర, ప్రధాన కార్యదర్శి పి.చిన్నారెడ్డిలు వినతిపత్రాన్ని ఇచ్చారు. రంపచోడవరం, సబ్ ప్లాన్ మండలాల్లో గల ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పనిచేస్తున్న కుక్, కమాటీ, వాచ్ మెన్, అటెండర్ల జాబ్ చార్ట్ విడుదల చేయాలని, వంట గ్యాస్ సరఫరా, వారంలో ఒకరోజు సెలవు, యూనిఫామ్,సీనియారిటీ జాబితా,ఏ.టి.డబ్ల్యు.ఓ కార్యాలయంలో పనిచేస్తున్న వాచ్మెన్, హెల్పర్ పోస్టులను అటెండర్ పోస్టుగా మార్పు చేయాలని కోరారు. వినతులపై అదనపు సంచాలకులు గిరిజన సంక్షేమ శాఖ వారు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆర్.శివకుమార్, యూనియన్ అధ్యక్షులు ఎస్.రామన్నదొర, ఉపాధ్యక్షులు తాతాజీ, ప్రధాన కార్యదర్శి పి.చిన్నారెడ్డి, కోశాధికారి పి. నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

# దీపావళి బాణాసంచా విక్రయ అనుమతి తప్పనిసరి -ఎస్సై ఏక్ నాథ్



(కాకుమాను / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):కాకుమాను మండలంలో బాణాసంచా విక్రయించాలనుకునే వారు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని కాకుమాను ఎస్సై ఏక్ నాథ్ మంగళవారం మీడియాకు తెలిపారు. బాణాసంచా విక్రయించే షాపులను నివాస ప్రాంతానికి దూరంగా ఓపెన్ ఏరియాలో పెట్టుకోవాలన్నారు. బాణాసంచా విక్రయించే షాపు వద్ద తప్పనిసరిగా అగ్నిమాపక నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు



(కాకుమాను / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): మండల పరిధి గార్లపాడు గ్రామంలో సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సు నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి కె.కిరణ్మయి మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొన్నూరు ఏడిఏ రామకోటీశ్వరి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం కేంద్ర ప్రభుత్వం ద్వారా 2005 సంవత్సరం నుంచి అమలులోకి వచ్చినట్లు తెలియజేశారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నుండి జరుగుతున్న ప్రతి కార్యక్రమము యొక్క వివరాలు మరియు ప్రభుత్వ కార్యాలయం కు సంబంధించి ఏ సమాచారం అయినా పౌరులు పొందవచ్చని తెలియజేశారు. ఈ సమాచార హక్కు చట్టం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియమించబడినటువంటి కమిషనర్ల ద్వారా పర్యవేక్షించబడుతుందని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి కె. కిరణ్మయి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు కోరిన సమాచారం 30 రోజులలోపు సంబంధిత అధికారులు అందించవలసిన అవసరం ఉన్నదని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ ఆ కార్యాలయానికి సంబంధించిన ఉద్యోగుల వివరాలు మరియు ఆ కార్యాలయం ద్వారా అందించే పథకాలు మొదలైన వాటితో కూడిన సమాచారం ఉండే వివరాలు 4.1(%ఎ%) ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. సంబంధిత అధికారులు 30 రోజుల లోపు సమాచారం అందించలేకపోయినట్లైతే అప్పిలేట్ అధికారి అప్పిలేట్ అథారిటీకి ఫిర్యాదు చేయటం ద్వారా సరియైన సమాచారమును పౌరులు పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ శుభనారాయణ, వి హెచ్ ఏ గోపినాథ్ యాదవ్, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ తిరుపతి రావు మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గుత్తగా తెచ్చి.. గుట్టుగా విక్రయిస్తున్నారు.. పర్మిషన్ లేకుండానే నాసిరకం పటాకుల అమ్మకం..

రామగుండం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): రామగుండం:అక్టోబర్ 29.రామగుండం లో నాసిరకం టపాసుల అక్రమ వ్యాపారం సాగుతోంది. ఏటా దీపావళి బాణసంచా వ్యాపా రం చిన్నా, పెద్ద తేడాలేకుండా సందడిగా జరుపుకునే ఈ వెలుగుల పండుగను కొందరు అక్రమార్కులు తమకు సిరులు కురిపించే వేడుకగా మార్చుకుంటున్నారు. పండుగకు ఇంకా ఒకటే రోజు ఉండడంతో అధికారులు ఒకపక్క బాణసంచా విక్రయాలకు ఏర్పాట్లు చేస్తుంటే సరుకు అక్రమమార్గంలో ఎలా తేవాలనే ప్రణాళికల్లో కొందరు వ్యాపారులు ఉన్నట్లు సమాచారం..అక్రమంగా బాణసంచా దిగుమతిని సహించేది లేదని విజిలెన్స్, వాణి జ్య పన్నుల శాఖ అధికారులు చెబుతున్నా ఏటా ఈ తంతు షరా మామూలుగానే సాగుతోంది.. దాంతో ఈ వ్యవహారంలో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. దీపావళి పండుగకు రెండు రోజులే సమయం ఉండటంతో అధికారులు కూడా పండుగకు అన్ని ఏర్పాట్లూ చేసేందుకు సిద్ధమవుతున్నారు. అన్ని డివిజన్‌లలో దీపావళికి టపాసులు అమ్ముకోవడానికి ప్రదేశాల ఏర్పాట్లు, లైసెన్సల మంజూరు



చేశారు. జిల్లాలో నిబంధనలను పాటించకుండా పటాకుల దుకాణాలను ఏర్పాటు- చేస్తున్నారు. జనావాసాల మధ్య, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టకుండా పెద్ద ఎత్తున పటాకులు విక్రయిస్తుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.పటాకులు దుకాణం ఏర్పాటు- చేయాలంటే తప్పనిసరిగా మున్సిపల్, రెవెన్యూ, ఫైర్, పోలీస్, విద్యుత్ శాఖల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది . ఇందుకోసం రూ. 500 చలానా కట్టి అగ్నిమాపక శాఖకు ముందుగా



దరఖాస్తు చేసుకోవాలి, అనుమతులు వచ్చిన తర్వాత జనావాసాలకు దూరంగా సరైన వసతులు ఉన్న గోదాములను సిద్ధం చేసుకోవాల్సి ఉంటు-ంది. కానీ ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడంలేదు. ఒకే చోట లక్షలాది రూపాయల విలువచేసే పటాలకులను నిల్వ ఉంచడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇంత చేస్తున్న అధికారులు సంబంధిత వ్యక్తులు విక్రయించే సామగ్రి అధికారికంగా తీసుకువచ్చిందేనా..? లేక దొడ్డిదారిన తీసుకువచ్చి నాసిరకం అమ్ముతున్నారా..? అన్న విషయాలను మాత్రం పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. పండుగ కంటే పది రోజుల ముందు నుంచే ప్రారంభమయ్యే ఈ వ్యాపారంలో.. అక్రమాలకు పాల్పడి కోట్లలో ఆదాయం గడిస్తున్నారు. దొడ్డిదారిన దొంగసరుకు తీసుకొచ్చి కోట్ల రూపాయల ఆదాయం గడిస్తున్నారు..జిల్లా రామగుండం లో సాగే ఈ వ్యాపారంలో ప్రతియేటా సగానికి పైగా అక్రమంగానే సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. జిల్లాలో అక్రమ వ్యాపరం సాగుతోందడానికి నాసిరం లారీల కొద్దీ బాణసంచానే నిదర్శనంగా నిలుస్తోంది.. ఈ యేడాది బాణసంచా నిల్వలపై, విక్రయాలపై, రవాణాపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.అక్రమ నాసిరకం వ్యాపారం సాగేదిలా నిబంధనల ప్రకారం వ్యాపారులకు లైసెన్సులు కేటాయిం చిన తర్వాత మాత్రమే సామగ్రి కొనుగోలు చేయాలి.. కానీ.. కొందరు వ్యాపారులు ముందుగానే సామగ్రి తీసు కువచ్చి నిల్వ ఉంచుతున్నారు.. సరుకును తీసుకువ చ్చేవారు ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది.. ఈ కారణంగా.. చాలామంది వ్యాపారులు వారు తీసుకువచ్చే సరుకును వేబిల్లుల్లో తక్కువగా చూపిస్తారు.. ఒక లోడు లారీలో రూ.50లక్షల సరుకు ఉంటే%ే% దానిని కేవలం రూ.5 లక్షల సరుకు ఉన్న ట్టుగా చూపిస్తున్నారు. సరుకును రాత్రి పూట మాత్రమే రవాణా సాగిస్తారు.. జిల్లా కేంద్రాలకు తీసుకువచ్చిన తర్వాత ఆ సామగ్రిని విభజించి, జిల్లాలోని ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తారు. ఇలా అక్రమ రవాణా ద్వారా జిల్లాకు చేరుకునే దీపావళి సామగ్రి విలువ దాదాపు రూ.10కోట్లు ఉంటుందనేది అంచనా.. ఎలాంటి పేలుడు పదార్థాలనూ జనసంచారం ఉండే ప్రదేశాల్లో నిల్వ ఉంచడం కానీ.. బస్సుల్లో, రైలులో రవాణా చేయడం కానీ నేరం.. కానీ రాత్రిపూట నడిచే కొన్ని ప్రైవేటు బస్సుల్లో ఈ రవాణా సాగుతోంది.. మరి కొన్ని ప్రైవేటు పార్శిల్ సర్వీసుల్లో దీపావళి సామగ్రిని కూడా సాదారణ పార్శిల్ కింద చూపించి రవాణా చేస్తున్నారు. శాఖలు దృష్టి సారించాల్సిందే పటాకుల దుకాణాలను తాత్కాలికంగా ఏర్పాటు- చేసుకు నేందుకు అనుమతులు రాకున్నా యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. ఇప్పటికే తాత్కాలిక షెడ్లు వేసుకొని పటాకుల విక్రయాలను ప్రారంభించారు. పటాకుల వ్యాపారం చేసేవారు ప్రభుత్వానికి కమోడిటీ- (సున్నిత వస్తువు) పన్ను చెల్లించాల్సి ఉంటు-ంది, కానీ చాలా మంది ఎగవేస్తున్నారు. బిల్లులు, వేబిల్లులు లేకుండానే పటాకులను తరలిస్తున్నారు. జిల్లాలో ప్రతియేటా సాగు తున్న ఈ అక్రమ వ్యాపారానికి చెక్ పెట్టాలంటే విజిలెన్స్ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, అగ్నిమాపక శాఖా అధికారులు తప్పనిసరిగా దృష్టి సారించాల్సిందే. అక్రమ వ్యాపారం సాగించే వ్యాపారులు సరుకు తీసుకువచ్చేటప్పుడు వేబిల్లు లో తక్కువగా చూపి ఎక్కువ సరుకును జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు.అక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు సరఫ రా చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు కూడా ఆ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.. జిల్లాకు ఎంత స్థాయిలో పేలుడు పదార్థాలు వస్తున్నాయి..? అవి ఎక్కడెక్కడ ఎంతెంత స్థాయిలో ఉన్నాయి..? ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే ఏ మేరకు నష్టం వాటిల్లు తుంది..? అన్న విషయాలను నమోదు చేసుకుని చర్యలు తీసుకోవాల్సిన అగ్నిమాపకశాఖ కూడా నామమాత్రంగానే చర్యలు చేపడుతోందనే విమర్శలు ఉన్నాయి.. వీటికి తోడు విజిలెన్స్ నామమాత్రపు తనిఖీలతో సరిపెట్టడం, మరోవైపు చెక్‌పోస్టులను ఎత్తివే యడం, ఈ రెండింటికీ తోడు జిల్లాలో కోట్ల రూపాయల టపాసుల పన్ను ఎగవేస్తున్నా వారిపై వాణిజ్య పన్నుల శాఖ కన్నుమాత్రం పడటం లేదు.

# అమ్మ పేరుతో ఒక మొక్క కుమార్తె పేరుతో ఒక పొదుపు ఖాతా లక్ష్యం

వేటపాలెం / అక్టోబర్ 29/( జనం రిపోర్టర్): అమ్మ పేరుతో ఒక మొక్క కుమార్తె పేరుతో ఒక పొదుపు ఖాతా లక్ష్యం గా చేసుకోవాలి అన్ని సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఒంగోలు డివిజన్ మహమ్మద్ జాఫర్ సాదిక్ అన్నారు. మంగళవారం త పాలా శాఖ ఆధ్వర్యంలో సారస్వత నికేతనం నందు ఖాతాదారుల సమీకృతం సేవల సమ్మేళనం అనే కార్యక్రమాన్ని వేటపాలెం సబ్ పోస్ట్ మాస్టర్ కుమారి షేక్ రేష్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము తపాలా సేవలు, తపాలా కార్యక్రమాలు ప్రజల దృష్టికి తీసుకొని వెళ్ళటం. వారిలో అవగాహన కల్పించడం అని ఉద్దేశ్యము అని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఒంగోలు డివిజన్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. చీరాల సబ్ డివిజన్ సూపరింటెండెంట్ గుడిమెట్ల శ్రీనివాసరావు సెక్రెటరీ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ ఏపీ సర్కిల్ భారతీయ మజ్దూర్ సంఘ్ చుండు వెంకయ్య గారు పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, హెల్త్ విశ్రాంత ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు నున్నా శివప్రసాదరావు, పట్టభద్రులు సంఘం కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సాదిక్ మాట్లాడుతూ వేటపాలెం గ్రామంలో తపాలా సేవల సమీకృత సమ్మేళనం నిర్వహించడం అనేది చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమం సారస్వతి నికేతనం నందు జరగటం ,ఈ గ్రంథాలయమును సందర్శించుట చాలా సంతోషంగా ఉన్నది అని అన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో అతి గొప్ప విషయం 102 మంది సుకన్య సమృద్ధి యోజన పథకం లో చేరినటువంటి ఖాతాదారులను ఒక చోటకు చేర్చి ,వారికి అకౌంట్ పుస్తకములు అందజేయడమే కాకుండా, ప్రతి ఒక్కరికి ఒక మొక్కను అందజేయడం అనేది చాలా సంతోషంగా ఉంది. ఇటువంటి కార్యక్రమం ఏర్పాటుకు మా యొక్క సిబ్బందికి ప్రోత్సహించి ఆర్థిక సహకారం మొదటి కిస్తీ కట్టేదానికి సహకరించిన పట్టభద్రుల సంఘానికి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదములు తెలియజేయుచున్నాము అని అన్నారు. యిటువంటి అభ్యుదయ భావాలు కలిగిన విద్యావంతుల సంఘాన్ని చూడటం,వినటం యిదే అని,20 ఏళ్ల చరిత్రలో ఈ ప్రాంతంలో ఇటువంటి సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం అనేది జరగలేదు. అదియును కూడా పట్టభద్రుల సంఘం వారి యొక్క ప్రోత్సాహ మూలంగా జరిగింది. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకము ప్రతి ఇంటా కుమార్తె పేరుతో ఒక పొదుపు ఎకౌంటు, అదే విధంగా అమ్మ పేరుతో ఒక చెట్టు అనే ఒక వినాదంతో ఈ కార్యక్రమం చేయడం ఆనందదాయకంగా ఉన్నది అన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ వేటపాలెం గ్రామంలో ఈ యొక్క పథకానికి ప్రేరేపించినటువంటి, పొదుపు చేయుటకు ప్రోత్సాహము ఇచ్చినటువంటి పట్టభద్రుల సంఘానికి ఈ కార్యక్రమం జరుగుటకు కృషి చేసినటువంటి కుమారి




రేష్మ, కుమారి తేజ ,రవికుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ మొదటగా కుమారి రేష్మ బృందం, మా యొక్క సంఘాన్ని సంప్రదించి ఈ యొక్క పథకం లో చేర్పించడానికి సహకారం అందించమని కోరినప్పుడు, సంఘం యొక్కసభ్యులు అందరము కలిసి ఈ యొక్క పథకము చాలా అద్భుతమైనది. మహిళల్లో పొదుపు పై అవగాహన కల్పించే విధంగా ఉన్నది. అదేవిధంగా బాలికల ఉన్నత చదువులకు, వారు పెద్ద అయిన తర్వాత వారి యొక్క వివాహ కార్యక్రమాలకు పొదుపు ఉపయోగము, అదేవిధంగా తపాలా శాఖ అందజేయుచున్న అత్యధిక వడ్డీ శాతం ను గమనించి ,ఈ యొక్క కార్యక్రమంలో 102 మందికి వారిలో పొదుపు అవగాహన కల్పించి వారికి మొదటి కిస్తీని సంఘం ద్వారా అందజేయుటకు సంసిద్ధత తెలియచేసినాము. అయితే కుమారి రేష్మ ఆధ్వర్యంలో తేజ రవికుమార్ తదితరులు పట్టుదలగా ఈ యొక్క కార్యక్రమంలో తాలూకు డాక్యుమెంటరీని తయారుచేసి, మధ్యతరగతి ప్రజలకు, అదేవిధంగా ప్రతి పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించి ఇంతమందిని సేకరించి వారిచే ఈ సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రారంభింప చేసే దానికి కృషి చేసినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, మా యొక్క సంఘం ఆశయం మహిళల యొక్క సాధికారత ,వారిలో పొదుపు ప్రోత్సాహం పెంపొందించే అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్లిన సందర్భముగా, కార్యక్రమం విజయవంతం అయినందుకు ఎంతో అభినందించారు. సంఘ సభ్యుల సహకారాన్ని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద రావు మాట్లాడుతూ ఇంతమంది పొదుపు ఖాతాదారులను, బాలికలను కూడా ఒక చోట చేర్చి ఇంతటి కార్యక్రమం నిర్వహించినటువంటి తపాలా శాఖ వారికిని అభినందిస్తూ ,ఈ యొక్క కార్యక్రమ ప్రోత్సాహ కర్తలైనటువంటి పట్టభద్రుల సంఘాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సాదిక్ ప్రతి ఖాతాదారులకు ఖాతా ప్రారంభ పుస్తకమును ఒక మొక్కను అందజేసి పథకం యొక్క పూర్తి నియమ నిబంధనలు మరొకసారి తెలియజేసి, మరొక్కసారి ఇటువంటి పథకాన్ని మరల ప్రజల్లోకి తీసుకువెళ్లి ఇంకొక్క వందమందికి కూడా ప్రోత్సాహ కింద 25000 ఇవ్వడానికి సంసిద్ధత తెలియజేసిన సంఘ అధ్యక్షులు వెంకట సుబ్బారావు యొక్క సంఘ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి పొదుపు పథకాలను డాక్యుమెంటరీని ఖాతాదారులకు కళ్ళకు, మనసుకు అవగాహన కలిగే విధంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భారత తపాలా పేమెంట్ విభాగ బ్యాంకి మేనేజర్ వంశీకృష్ణ , పరిసర ప్రాంత పోస్టల్ సిబ్బంది జగదీష్ , బ్రహ్మయ్య , తపాలా ఏజెంట్లు సంఘ సభ్యులు ప్రత్తి శరత్ బాబు, చుండూరు మురళీకృష్ణ, మస్తాన్ రెడ్డి, ఖాతాదారులు లైబ్రరీ కార్యదర్శి శ్రీనివాసరావు, వల్లి , పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో పంచాయతీలో కాంట్రాక్టు విద్యుత్ కార్మికుడు దుర్మరణం






వేటపాలెం/ అక్టోబర్ 29/( జనం రిపోర్టర్):పంచాయతీలో కాంట్రాక్టు విద్యుత్ కార్మికుడు దుర్మరణం చెందారు. ఈఘటన చల్లారెడ్డిపాలెం పరిధిలోని వివేకానంద కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సారేకోకు డానియేల్(31) చల్లారెడ్డిపాలెం పంచాయతీ లో గత 12 సంవత్సరలు గా ఎలక్ట్రిషియన్ గా పనిచేస్తున్నారు. పగలు వీధి లైట్లు మరమ్మతులకు గురైతే వాటిని బాగుచేస్తుంటారు. ఈక్రమంలో వివేకానంద కాలనీలో వీధిదీపాలు మర మ్మతు చేయడానికి వెళ్లి నిచ్చెన సాయంతో స్తంభంఎక్కారు.గత రౌండు రోజులు గా మరమ్మతులు చేస్తున్నారు. దీపం కిందకు ఉంది. అనీ తీగలు కల పడానికి పైకి ఎక్కడంతో షాక్ కి గురై, తీగలమీదనే కన్నుమూశారు. విషయం తెలియడంతో విద్యుత్తు అధికారులు సరఫరా నిలిపివేశారు.. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు వున్నారు. మృతి చెందినా యువకుడుని పొక్లెయిన్ సాయంతో కిందకు దించారు. పోలీసులు కేసు నమోదు చేసి, మృతదే హాన్ని పరీక్ష నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తర లించారు. ఘటనా స్థలాన్ని వేటపాలెం డీఈఈ జె. శ్రీని వాసులు, ఏఈ అరుణకుమారి వేటపాలెం ఎస్ ఐ ఎం వెంకటేశ్వర్లు పరిశీలించారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు 7,037 కోట్ల అదనపు రుణం

## ప్రభుత్వానికి జెన్‌కో ప్రతిపాదన

## మంత్రివర్గం ఆమోదం.. త్వరలో ఉత్తర్వులు



హైదరాబాద్, యాదాద్రి థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం(వైటీపీఎస్) నిర్మాణ అంచనా వ్యయం భారీగా పెరగడంతో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎఫ్‌సీ) నుంచి రూ.7,037 కోట్ల అదనపు రుణం తీసుకునేందుకు జెన్‌కోకు మార్గం సుగమమైంది.అదనపు రుణం కోసం జెన్‌కో చేసిన ప్రతిపాదనను శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడనుంది. ఆ జీవో ఆధారంగా పీఎఫ్‌సీ నుంచి జెన్‌కో రుణం పొందనుంది. రూ.25,099 కోట్ల అంచనా వ్యయంతో నల్లగొండ జిల్లా దామరచర్లలో 2015-16లో తెలంగాణ జెన్‌కో 4,000 మెగా వాట్ల సామర్థ్యం ఉన్న వైటీపీఎస్ నిర్మాణాన్ని ప్రారంభించింది. అయితే, ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం క్రమంగా పెరుగుతోంది. తొలుత రూ.29,965 కోట్లకు, అనంతరం రూ.34,543 కోట్లకు ప్రస్తుతం రూ.36,131 కోట్లకు నిర్మాణ అంచనా వ్యయాన్ని సవరిస్తూ ప్రభుత్వానికి జెన్‌కో ప్రతిపాదనలు పంపించింది. విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు, కాలుష్యాన్ని తగ్గించడానికి ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్(ఎఫజీడీ) అనే సాంకెతికతతో అదనపు పనులు చేపట్టాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేయడంతో వైటీపీఎస్ నిర్మాణ వ్యయాన్ని తొలిసారి సవరించారు. అనంతరం నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, పెట్టుబడి రుణాలపై వడ్డీల భారం పెరుగుతుండడంతో మరో రెండుసార్లు అంచనా వ్యయాన్ని సవరించారు.మండనున్న విద్యుత్ ధరలుయాదాద్రి విద్యుత్ కేంద్రంలో ఒక్కోటి 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఐదు యూనిట్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతమున్న సమాచారం మేరకు నవంబరులో రెండు, డిసెంబరులో ఒక యూనిట్ కలిపి 2,400 మెగా వాట్ల ప్లాంట్ అందుబాటులోకి రానుంది. అయితే, నిర్మాణ వ్యయం భారీగా పెరగడంతో ఈ ప్లాంట్ల నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్ ధరలు భారం కానున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం వివిధ ప్లాంట్ల నుంచి సగటును రూ.4.92కు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు. యాదాద్రి ప్లాంట్‌లో ఉత్పత్తయ్యే విద్యుత్ ధర యూనిట్‌కు రూ.8.50 వరకు ఉండే అవకాశం ఉంది.

## రేవంత్ రెడ్డికి.. హరీశ్ రావు పొడుగైన గడ్డపార దింపాడు

### : సింగిరెడ్డి నీరంజన్ రెడ్డి




**హైదరాబాద్, :** పొడుగు, పొడుగు అని అన్నందుకు రేవంత్ రెడ్డికి హరీశ్ రావు పొడుగైన గడ్డపార దింపాడని సంచలన వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి సింగిరెడ్డి నీరంజన్ రెడ్డి. వనపర్తిలో నిర్వహించిన రైతాంగ, ప్రజా నిరసన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రైతాంగ నిరసనకు వేలాదిగా తరలిరావడం చూస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంత ఆగ్రహంగా ఉన్నారనే దానికి ఇదే నిదర్శనమన్నారు. ఒక్క దేవుడు కాదు.. రెండు దేవుళ్లు కాదు.. రాష్ట్రంలో అన్ని దేవుళ్ల మీద ఒట్టేసారు సీఎం రేవంత్ రెడ్డి. ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పారు. దేవుళ్లను కూడా మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. ఇంత ఘోరంగా.. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని.. హరీశ్ రావు రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. పొడుగు పొడుగు మాట్లాడాడు. హరీశ్ రాజకీయంగా నీ బట్టలూడదీసి నువ్వు చేసిన అబద్ధపు హామీలను ఎంత తప్పో.. ప్రజలను మోసం చేశావో.. పొడుగున్నావు కాబట్టే కాంగ్రెస్ సర్కార్ కు పొడవైన గడ్డపార దింపి ఇయాళ చూపించాడు అని పేర్కొన్నారు సింగిరెడ్డి నీరంజన్ రెడ్డి.

## ఏపీ సీఎం చంద్రబాబుతో కపిల్ దేవ్ భేటీ..!



**అమరావతి,:** టీమిండియా క్రికెట్ టీమ్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఆంధ్రప్రదేశ్ లో పర్యటించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తో సమావేశం అయ్యారు. ఏపీలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి విస్తృత కార్యక్రమాల గురించి చర్చలు జరిగినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలపై కూడా సీఎం చంద్రబాబుకు చాలా ఉత్సుకత ఉందన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ జరిగిందని.. క్రికెట్ బోర్డు గా బాగా పని చేస్తోంది. చంద్రబాబు నుంచి ప్రామిస్ అనే కంటే ఆయన బ్లెస్సింగ్ ఉంటుంది. ఇండియన్ గోల్ఫ్ కి నేను ప్రెసిడెంట్.. ఎక్కడ భూమి ఇస్తుందనేది ప్రభుత్వానిదే నిర్ణయం.. స్పోర్ట్స్ సిటీ ఇస్తే నేను చాలా సంతోషిస్తాను. 20 ఏళ్ల నుంచి క్రికెట్ లో ముందున్నామని తెలిపారు. చాలా పాజిటివ్ మాత్రమే తాను మాట్లాడుతానని పేర్కొన్నారు కపిల్ దేవ్.

## ఢిల్లీ-బెంగాల్ సీనియర్ సిటిజన్లకు ప్రధాని క్షమాపణ..



**న్యూఢిల్లీ,:** ఆరోగ్యానికి, ఆయుర్వేదానికి దేవుడైన ధన్వంతరి జయంతి (ధన్‌తేరస్) సందర్భంగా రూ.12,850 కోట్లకు పైగా విలువైన వైద్య పథకాలకు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా.. 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని విస్తరిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రాజకీయ కారణాల వల్ల ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయడం లేదని ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలను ప్రధాని మోడీ లక్ష్యంగా చేసుకున్నారు. ఈ పథకం కింద ఈ రెండు రాష్ట్రాల్లోని వృద్ధులు ఏటా రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్సను పొందలేకపోవడం బాధాకరమన్నారు. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్‌లో 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ నేను సేవ చేయలేనందుకు క్షమాపణలు కోరుతున్నాను అని ప్రధాని అన్నారు. మీ బాధ నాకు తెలుసు కానీ నీకు సహాయం చేయలేనని.. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ పథకాన్ని అమలు చేయకపోవడమే ఇందుకు కారణమన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వానికి అతిషీ నాయకత్వం వహిస్తున్నారు. ఈ రెండు ప్రభుత్వాలు తమ రాష్ట్రాల్లో ఈ పథకాన్ని అమలు చేసేందుకు ముందుకు రావడం లేదని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం కింద ఆసుపత్రుల్లో ఏటా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం లభిస్తుంది. వారికి 'ఆయుష్మాన్ వయ వందన' కార్డు ఇవ్వబడుతుంది. కానీ ఆయా రాష్ట్రాల ప్రజలకు మాత్రం ఇది అందనందుకు చింతిస్తున్నానన్నారు.


## త్వరలో ఏపీలో మంచి మైనింగ్ పాలసీ తీసుకొస్తాం..!



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో మంచి మైనింగ్ పాలసీ తీసుకు వస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయంలో బాధితులుగా ఉన్న స్టోన్ క్రషర్స్, మిల్లర్స్ నిర్వహాకులతో సమావేశం నిర్వహించామన్నారు. గత మైనింగ్ మంత్రి రాష్ట్రంలోని బెదిరింపులకు పాల్పడి మైనింగ్ ను పూర్తిగా అస్తగతం చేసుకున్నారని ఆరోపించారు. లొంగని వారిపై అధికారులను పంపించి అక్రమంగా కేసులు పెట్టించారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అనేక మంది క్వారీలు నిర్వహించలేక మూసేసుకున్నారు.. జగన్మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి కలిసి రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టారు అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన స్టోన్ క్రషర్స్, మిల్లర్స్ సమస్యలు మా దృష్టికి తీసుకు వచ్చారు.. గడిచిన ఐదేళ్లలో ఇసుకలో అక్రమంకు వసూల్లు చేశారని ఆరోపించారు. ఇక, వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతింది అని కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఇక, సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుకను అమలు చేశారని మంత్రి రవీంద్ర చెప్పుకొచ్చారు. ఎడ్ల బండ్లపై, ట్రాక్టర్లపై ఉచితంగా ఇసుక తీసుకెళ్లే వెసులుబాటు కల్పించాం.. రాష్ట్రంలో సినారేజ్ చార్జీలు లేకుండా ఇసుక అందిస్తున్నాం.. రాష్ట్రంలో ఇసుకను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని వెల్లడించారు. అలాగే, విశాఖపట్నంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నాం.. నాతవరం మండలంలో సారుగుడు, సుందరకోట పంచాయితీలలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన లాటరైట్ త్రవ్వకాలపై విచారణ కొనసాగుతుంది.. ఈ వ్యవహారంలో కొందరు మంత్రులపై ఫిర్యాదులు వచ్చాయి.. విచారణ తరువాత చర్యలు తీసుకుంటాము.. ఇసుకలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం.. జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నాం.. మద్యాన్ని జగన్ కబంధహస్తాలలో పెట్టుకున్నారు.. ఎక్సైజ్ పాలసీని విచ్ఛిన్నం చేశారు.. ప్రభుత్వ దుకాణాలు పెట్టి వారికి కావలసిన బ్రాండ్లు విక్రయించారు.. బెల్ట్ షాపులు పెడితే ఉపేక్షించేది లేదు.. ఎంఆర్పీ రేట్లు కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.


## రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్..
## సన్నబియ్యం పై ప్రభుత్వం కీలక ప్రకటన

**హైదరాబాద్, :** రేషన్ కార్డుదారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా సన్నబియ్యం పై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 30.50 లక్షల రేషన్ కార్డు దారులకు ఉచితంగా ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందించనున్నారు. ఈ సన్న బియ్యం జనవరి 2025 నుంచి రేషన్ షాపుల్లో పంపిణి చేయనున్నట్టు తాజాగా ప్రకటించారు. ఇదిలా ఉంటే వచ్చే నెలలో రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయనున్నారని ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు రేషన్ కార్డులు అందలేదని.. తమ ప్రభుత్వ హయాంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు.



# సఫారీ విహారానికి కేరాఫ్ సుజన్ జవాయి

### చిరుతపులుల సఫారీతో ఖండాంతర ఖ్యాతి
### పర్యావరణ ప్రేమికులను కట్టిపడేసే ప్రకృతి అందాలు
### రాజస్థాన్‌లోని పాలీ జిల్లాలో 2014లో ఏర్పాటు



సెంట్రల్ డెస్క్: సుజన్ జవాయి.. రాజస్థాన్‌లోని జవాయి అరణ్యంలో కేవలం పది విలాసవంతమైన గుడారాలు, ఒక రాయల్ టెంటెడ్ సూట్‌లో ఏర్పాటుచేసిన సఫారీ క్యాంప్. కానీ ఇక్కడ అందుబాటులో ఉండే సేవలు, అద్భుతమైన ప్రకృతి అందాల కారణంగా ఇది ప్రపంచంలోని 50 అత్యుత్తమ హోటల్స్‌లో ఇది ఒకటిగా స్థానం సంపాదించింది. జైసల్, అంజలీసింగ్ అనేవారు 2014లో పాలీ జిల్లాలో ఈ జంగిల్ క్యాంప్‌ను డిజైన్ చేశారు. పెద్ద సంఖ్యలో చిరుతపులులు సంచరించే సుందరమైన గడ్డి మైదానాలు, పచ్చదనం పులుముకున్న పర్వత శ్రేణులు, జవాయి నది మధ్యలో ఇసుక తిన్నెలు కవర్ చేసేలా ఈ క్యాంపును డిజైన్ చేశారు. ఈ ప్రాంతంలో 60 వరకు చిరుతలు సంచరిస్తుంటాయి. వేటగాళ్ల ఊసే లేని ఈ ప్రాంతంలో స్థానికులు చిరుతలతో జీవిస్తుంటారు. ఇక్కడ టెంట్ బయట కూర్చొని అద్భుతమైన పరిసరాలను ఆస్వాదించవచ్చు. అడవుల్లో చేసే సాహసాలు, చిరొూల ట్రెకింగ్, పొదల్లో బ్రేక్‌ఫాస్ట్, రాత్రిపూట ఆరుబయట డిన్నర్ పర్యాటకులకు మరపురాని అనుభూతిని మిగుల్చుతుంది. ఈ ఆధునిక కాలంలో మంత్రముగ్ధులను చేసే ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునేవారికి సుజన్ జవాయి క్యాంప్ ఒక మంచి అవకాశం. టూర్‌లో భాగంగా సమీపంలోని గ్రామాలకూ తీసుకువెళ్లి అక్కడి గ్రామీణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలను, పరిశీలించే అవకాశం కూడా కల్పిస్తారు. చిరుతలను వాటి సహజ ఆవాసాల్లో చూసేందుకు ఉదయం, సాయంత్రం సఫారీ ఉంటుంది. కొండపైన టెంట్ ముందు కూర్చొని జవాయి సరస్సు అందాలు, చుట్టుపక్కల పొలాలను సాగుచేసుకునే రైతులను చూస్తూ సూర్యాస్తమయాలను ఆస్వాదించవచ్చు.

### పెరగనున్న విదేశీ పర్యాటకులు

ప్రపంచంలోని అత్యుత్తమ హోటళ్ల జాబితాలో సుజన్ జవాయికి స్థానం లభించడంతో మరింత పెద్ద సంఖ్యలో విదేశీ పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించే అవకాశం ఉంది. ఇప్పటికే టూరిస్ట్ డెస్టినీగా ఉన్న రాజస్థాన్‌కు ఇది మరింత ఊపు తీసుకువస్తుంది. విదేశీ పర్యాటకుల సంఖ్య పెరగడం ద్వారా దేశ పర్యాటక రంగానికి ఆదాయం పెరుగుతుంది.

### ఎలా చేరుకోవచ్చు?

ఈ క్యాంప్ ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్ నుంచి 150 కిలోమీటర్లు, జోద్‌పూర్ ఎయిర్‌పోర్ట్ నుంచి 172 కిలోమీటర్ల దూరం ఉంటుంది. మోరీ బెరా రైల్వే స్టేషన్ నుంచి 9 కిలోమీటర్ల దూరం ఉంటుంది.

### అనుకూల సమయం

అక్టోబర్ నుంచి మార్చి నెలల మధ్య సందర్శనకు అత్యంత అనుకూల వాతావరణం ఉంటుంది. ఈ సమయంలో వాతావరణం ప్రశాంతంగా ఉండి ఉష్ణోగ్రతలు 10 నుంచి 25 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉంటాయి. విడిది చేయాల్సిన సమయం: ఇక్కడి అందాలను పూర్తిగా ఆస్వాదించాలంటే కనీసం రెండు రాత్రులు, 3 పగళ్లు విడిది చేయాల్సి ఉంటుంది.

### 50 అత్యుత్తమ హోటల్స్‌లో స్థానం

ప్రపంచ వ్యాప్తంగా ఆరు ఖండాల్లో అత్యుత్తమ వసతులు కలిగిన 50 హోటల్స్‌లో సుజన్ జవాయి హోటల్ స్థానం సంపాదించింది. 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోని 50 అత్యుత్తమ హోటల్స్ జాబితాను '50 బెస్ట్' అనే సంస్థ ఇటీవల లండన్‌లో ప్రకటించింది. ఈ జాబితాలో సుజన్ జవాయి 43వ స్థానం సంపాదించింది. ట్రావెల్ జర్నలిస్టులు, ఆతిథ్యరంగ ప్రముఖులు, ట్రావెల్ స్పెషలిస్ట్‌లతో కూడిన 600 మంది గ్లోబల్ ఓటర్లు ఈ జాబితాను సెలెక్ట్ చేశారు. ఈ జాబితాలో థాయిలాండ్‌లోని చావో ఫ్రయా నదికి ఎదురుగా ఉన్న కాపెల్లా బ్యాంకాక్ అనే విలాసవంతమైన హోటల్ ప్రపంచంలో బెస్ట్ హోటల్‌గా నిలిచింది. ఇటలీలో లేక్ కోమోలోని 18 శతాబ్దానికి చెందిన విల్లా పసలాక్వా రెండో స్థానంలో నిలిచింది. హాంకాంగ్‌కు చెందిన విలాసవంతమైన హోటల్ రోజ్‌వుడ్ హాంకాంగ్ మూడో స్థానంలో నిలిచింది.

# లేడీస్ అండ్ జెంటిల్‌మెన్!

### అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓటుకూ లింగ భేదం?



అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు వారం రోజుల్లో జరగనున్నాయి. పురుష ఓటర్లలో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌కే భారీ ఆదరణ కన్పిస్తుండగా మహిళలు మాత్రం డెమొక్రాట్ల అభ్యర్థి కమలా హారిస్ వైపే మొగ్గుతున్నారు. అగ్రరాజ్యంలోనూ రాజకీయంగా నెలకొని ఉన్న లింగ వివక్షను ఇది ప్రతిబింబిస్తోంది. ఎన్నికల ఫలితాలను నిర్ణయించడంలో కూడా ఈ అంశం కీలకంగా మారింది. హారిస్ తొలినుంచీ ఇలాంటి గుర్తింపు రాజకీయాల జోలికి వెళ్లలేదు. ఎక్కడా తను మహిళను కనుక ఓటేయండని కోరలేదు. దాన్ని ప్రచారాంశంగా మలచుకునే ప్రయత్నమూ చేయలేదు. జాతి, జెండర్‌తో నిమిత్తం లేకుండా అమెరికన్లందరి శ్రేయస్సు కోసం పని చేయడానికి తానే సమర్థురాలినని నమ్ముతున్నట్టు పలు ఇంటర్వ్యూల్లో హారిస్ స్పష్టం చేశారు కూడా. అలా జెండర్‌ను తటస్థంగా ఉంచడానికి ఆమె ఎంత ప్రయత్నించినా అది ప్రధానాంశంగానే ఉంటూ వస్తోంది. ఎందుకంటే 'మేడం ప్రెసిడెంట్' అనేది అమెరికాకు చాలా కొత్త విషయం. ఇప్పటిదాకా ఒక్క మహిళ కూడా అత్యున్నత పీఠాన్ని అధిరోహించింది లేదు. ఈ నేపథ్యంలో హారిస్ ప్రెసిడెంట్ అవడమనే ఆలోచననే చాలామంది ఓటర్లు ఇష్టపడుతున్నారు. పలువురు అమెరికన్లు మాత్రం ఈ తరహా కొత్తదనాన్ని ఇబ్బందికరంగా భావిస్తున్నారు.

### బహిరంగ రహస్యమే

హారిస్ తన ప్రచారంలో ఎక్కడా జెండర్ విషయాన్ని ప్రస్తావించకపోయినా లైంగికత అనేది అమెరికా సమాజంలోనే అంతర్లీనంగా దాగుందని, అధ్యక్షురాలిగా ఓ మహిళకు ఓటేయడానికి చాలామందికి ఇదో అడ్డంకిగా కనిపిస్తోందని భావిస్తున్నారు. ట్రంప్ ప్రచార బృందం కూడా పైకి జెండర్‌తో సంబంధం లేదని చెబుతున్నా, "హారిస్ బలహీనురాలు. నిజాయితీ లేని వ్యక్తి. ప్రమాదకరమైన ఉదారవాది" తరహా ప్రచారంతో ఊదరగొడుతోంది. అమెరికా ప్రజలు ఆమెను తిరస్కరించడం ఖాయమంటోంది. అంతేగాక అధ్యక్ష అభ్యర్థుల్లోని ఈ లింగపరమైన తేడా తమకే లాభిస్తుందని ట్రంప్ ప్రచార బృందం సీనియర్ సలహాదారు బ్రయాన్ లాంజా బాహాటంగానే అన్నారు. ఫలితంగా ట్రంపే గెలుస్తారని తాను నమ్ముతున్నట్టు చెప్పుకొచ్చారు.

### 'మీటూ' ప్రభావమెంత?

సమాజంలో తన స్థానంపై మహిళల దృక్కోణంలో 2016 నుంచి పెను మార్పులొచ్చాయి. 2017లో 'మీ టూ' ఉద్యమం పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొనే వివక్షపై సమాజంలో అవగాహనను ఎంతో పెంచింది. మహిళల గురించి మాట్లాడే విధానాన్నీ మార్చింది. కానీ భిన్నత్వం, సమానత్వం, సమ్మిళితం వంటి అంశాల్లో అంతటి పెద్ద ముందడుగును జీర్ణించుకునే స్థితిలో అమెరికా సంప్రదాయ యువకులు లేరు. దీన్ని కేవలం తమకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారంగా వారు భావిస్తున్నారు. అధ్యక్ష రేసులో లింగ అంతరం ప్రారంభమైందన్న సీబీఎస్ న్యూస్ పోల్ తాజా ఫలితాలు ఇందుకు అద్దం పట్టేవే. అమెరికాలో పురుషులు ప్రధానంగా ట్రంప్ మద్దతుదారులుగానే ఉన్నారు. హారిస్‌ను బలమైన నేతగా చూసే పురుషులు కూడా తక్కువగా ఉన్నారు. యువకులు చాలావరకు ట్రంప్, ఎలాన్ మస్క్ 'బ్రో కల్చర్'లో నిండా మునిగి తేలుతున్నారు. "డెమొక్రాట్లు ఎంతసేపూ మహిళలు, గర్భస్రావ హక్కులు, ఎల్జీటీబీక్యూ సంస్కృతి గురించే మాట్లాడుతున్నారు. మరి మా పరిస్థితేమిటి?" అన్నది అమెరికా యువత నుంచి గట్టిగా వినిపిస్తున్న ప్రశ్న. దీన్ని డెమొక్రాట్ల పాలిట డేంజర్ బెల్‌గా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు!

### ఎంతో అంతరం

అమెరికా పురుషుల్లో 51 శాతం మంది ట్రంప్‌కు మద్దతిస్తుండగా హారిస్‌కు 45 శాతం మాత్రమే సానుకూలంగా ఉన్నట్టు ఇటీవలి సీఎన్ఎన్ జాతీయ ఓటర్ల సర్వే తేల్చింది. హార్వర్డ్ యూత్ పోల్‌లో 30 ఏళ్ల లోపు మహిళల్లో హారిస్ ఏకంగా 47 శాతం ఆధిక్యంలో ఉన్నారు. అదే 30 ఏళ్లలోపు పురుషుల్లో ఆమెకు మద్దతిస్తున్నది కేవలం 17 శాతమే. దీంతో హారిస్ ప్రస్తుతం ఈ అంతరాన్ని తగ్గించే పనిలో పడ్డారు. గత వారాంతంలో స్వింగ్ స్టేట్స్‌లోని పురుషులను లక్ష్యంగా చేసుకుని కొత్త ప్రకటనలకు తెరతీశారు. 'బీ ఏ మాన్.. ఓట్ ఫర్ ఉమన్' వంటి నినాదాలను నమ్ముకున్నారు. హారిస్ రన్నింగ్ మేట్ టిమ్ వాల్జ్ ప్రచార కూడా పలు కార్యక్రమాలు, ఇంటర్వ్యూలు, డిజిటల్ మీడియా కంటెంట్‌తో పురుష ఓటర్లకు చేరువయ్యే ప్రయత్నంలో ఉన్నారు. ట్రంప్ మాత్రం మరిన్ని ఇంటర్వ్యూలతో పురుష ఓటర్లకు మరింత దగ్గరవుతున్నారు. మొత్తంగా చూస్తే ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను 'లేడీస్ అండ్ జంటిల్‌మెన్', 'బాయ్స్ అండ్ గాల్స్' డిసైడ్ చేయబోతున్నారు. ఆ లెక్కన అమెరికన్ల జీవితంలో మహిళల పాత్రపై దీన్ని రెఫరెండంగా కూడా భావించొచ్చేమో!

### 'పురుష నిస్పృహ'.. ట్రంప్ ఆయుధం!

అమెరికాలో యువతులతో పోలిస్తే యువకుల తీరు తీసికట్టుగానే ఉన్నట్టు గణాంకాలన్నీ చెబుతున్నాయి. కళాశాలలో యువకులు తక్కువగా చేరుతున్నారు. సమాజంతో సంబంధాలను కొనసాగించడమూ తక్కువే. ఆత్మహత్య రేటూ వారిలోనే ఎక్కువ. యువతులు బాగా చదువుకుంటున్నారు. సేవా రంగంలో రాణిస్తున్నారు. యువకులతో పోలిస్తే ఎక్కువ సంపాదిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక యువకుల కంటే యువతులే బాగా ఉదారంగా మారినట్టు గాలప్ పోలింగ్ బృందం తెలిపింది. అయితే ఇవన్నీ అమెరికా సమాజంలో లింగ విభేదాలను మరింతగా పెంచేందుకే దోహదపడుతుండటం చింతించాల్సిన విషయమే. యువత అసంతృప్తులను ట్రంప్ బాగా అర్థం చేసుకున్నారు. అందుకే ప్రచారం చివరి రోజుల్లో ఈ పురుష నిస్పృహపైనే ప్రధానంగా దృష్టి సారించారు. 'పురుషత్వం దాడికి గురవుతోంది' అనే హెచ్చరికను తన సోషల్ మీడియా టూల్ ట్రూత్‌లో తిరిగి పోస్ట్ చేశారు.

### హిల్లరీకీ ఇదే పరిస్థితి!

అమెరికా అధ్యక్ష ఎన్నికల బరిలో దిగిన తొలి మహిళగా హిల్లరీ క్లింటన్ చరిత్రలో నిలిచిపోయారు. అయితే ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ఆ హోరాహోరీ పోరులో హిల్లరీ ఓటమికి లింగ వివక్ష, స్త్రీల పట్ల అమెరికా సమాజంలో దాగున్న వ్యతిరేకత కూడా కారణమైంది. అప్పుడు కూడా ప్రధాన ప్రత్యర్థి, అధ్యక్ష పోరులో అంతిమ విజేత ట్రంపే కావడం విశేషం. ఈసారి వివక్ష కాస్త తగ్గినట్టు కనిపిస్తున్నా మరోసారి గెలుపోటములను నిర్ణయించే కీలకాంశం కావచ్చన్న విశ్లేషణలు విన్పిస్తున్నాయి!

### 1920లో మహిళలకు ఓటు హక్కు

అమెరికా మహిళలు తొలిసారిగా 1920 అధ్యక్ష ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన వారెన్ జి.హార్డింగ్ మొదటి ప్రపంచ యుద్ధం తాలూకు అనిశ్చితి నుంచి దేశం త్వరలోనే సాధారణ స్థితికి వస్తుందని హామీ ఇచ్చారు. కానీ ఆ 'సాధారణ స్థితి' అంటే ఏమిటో 100 ఏళ్లు గడిచినా సగటు అమెరికన్లకు అర్థం కావడం లేదు. 2024లో కూడా అమెరికన్ అంటే 'పురుషుడా, లేక మహిళా?' అనే ప్రశ్న అడుగడుగునా తలెత్తుతూనే ఉంది. చారిత్రికంగా తెల్లజాతి పితృస్వామ్యంలో నిండా మునిగి తేలుతూ వస్తున్న అగ్ర రాజ్యం ఇప్పుడు తమ నాయకురాలిగా నల్లజాతీయురాలైన మహిళను నామినేట్ చేసింది. ఫలితంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. 1920తో పోల్చుకుంటే ఆర్థిక, సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందినా అమెరికా మహిళలు ఇప్పటికీ తమ శరీరాలపై హక్కులు తదితరాల కోసం పోరాడాల్సే వస్తోంది. రాజకీయంగా పోటీని మరింత బలంగా ఎదుర్కోవాల్సి వస్తోంది.

# ఓట్ల కోసం కోట్లు...!!



సాధారణంగా ప్రజాస్వామ్యంలో ఎన్నికల ద్వారా ఒక అభ్యర్థిని ఎన్నుకుంటే ఆ అభ్యర్థి.. ప్రజల విశ్వసనీయతను గెలుచుకున్నాడని ఆ ప్రజల తీర్పుతో పట్టం కట్టారని ప్రజలు విశ్వసిస్తున్న సందర్భంలో.. ప్రపంచంలో చాలా చోట్ల ఓట్లను కొనుక్కునే దుస్థితి ప్రజాపాలనకు వ్యతిరేకం అని చెప్పవచ్చు. ఎందుకంటే సమర్థవంతమైన నాయకుడు ఎటువంటి పక్కదారులు తొక్కకుండా పీఠం ఎక్కితే ప్రజలకు ఆశించిన పలు రంగాలలో న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. ప్రపంచానికే దిక్సూచిగా అగ్రరాజ్యంగా పేరొందిన అమెరికా ప్రెసిడెన్షియల్ రాజకీయాల్లో అపర కుబేరుడైన ఎలన్ మాస్క్ చేస్తున్న రాజకీయ జిమ్మిక్కులు, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం కోసం చేస్తున్న ప్రయత్నాలు తారాస్థాయిలో ఉన్నాయి.

### మస్క్‌కి కేబినేట్‌లో చోటు..?

ఇటీవల రిపబ్లికన్ పార్టీకి చెందిన ట్రంప్‌కు మద్దతు తెలుపుతూ ఆయన గెలుపే లక్ష్యంగా చేసుకొని ప్రచారంలో భాగంగా పొలిటికల్ యాక్షన్ కమిటీ ఎలక్ట్రోరల్ ఓట్లను కీలకంగా తనవైపుకు తిప్పుకోవడం కోసం ఏకంగా ఒక్కో ఓటుకి మిలియన్ డాలర్లు ఆఫర్‌గా ఇవ్వడం ఒక చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఎన్నికల్లో ట్రంపుకు మద్దతుగా నిలవాలని, పెన్సిల్వేనియాలో రోజుకు ఒకరిని లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి వారికి బహుమతిగా 8 కోట్ల నలభై లక్షల రూపాయలు ఇవ్వడం లాంటి చర్యలు చూసి ప్రజాస్వామ్యంలో ఓట్లను కొనుక్కునే పద్ధతిగా పలువురు పరిశోధకులను అభివర్ణిస్తున్నారు.

ఇప్పటికే రిపబ్లికన్ పార్టీ కోసం 75 మిలియన్ డాలర్లు ఖర్చు పెట్టాడని మీడియా వర్గాలు తెలుపుతున్నాయి. అమెరికా ధర్మాసనం ఎలాన్ మాస్క్ చేస్తున్న పనిని తప్పు పట్టడం ఒక శుభ పరిణామానికి నాంది పలికినట్టు చెప్పక తప్పదు. అయితే రిపబ్లికన్ పార్టీ అధికారంలోకి వస్తే, మాస్క్‌కి కేబినెట్లో చోటు కల్పిస్తానని అలా సాధ్యం కాకుంటే ప్రభుత్వ సలహాదారుగా, తీసుకుంటానని ట్రంప్ చెప్పడం ఒక గమనార్హం. ట్రంప్‌తో ఇటీవల మాస్క్ చర్చలు జరిపిన నేపథ్యంలో మాస్క్ ప్రభుత్వ పెట్టుబడిలో కీలక మార్పులను తీసుకురావడానికి ఒక ప్రణాళిక తయారు చేయాలని, దానికి సంబంధించిన ఒక ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడానికి అడుగులు వేయాలని సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఏది ఏమైనప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాలో ఓట్లు సాధించుట కోసం చేసే ప్రయత్నాలలో భాగంగా డబ్బును ఆయుధంగా వాడడం హాస్యాస్పదమే.. ఓట్ల కోసం అగ్ర రాజ్యంలో జరుగుతున్న పరిణామాలను చూసి ప్రపంచ ప్రజలు విస్తుపోవాల్సిందే.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com